# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు





## తిరుమలలో శ్రీ వరాహ స్వామివారిని దర్శించుకున్న చంద్రబాబు దంపతులు



# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



FIRST TELUGU MULTIMEDIA E-PAPER


**Voice of the leader**

దేశంలోనే మొదటిసారిగా కార్యకర్తల సంక్షేమం గురించి ఆలోచించి అమలు చేసిన రాజకీయ పార్టీ టీడీపీనే. కార్యకర్తల జీవనోపాధి, వారి పిల్లల చదువులు, విదేశాల్లో ఉద్యోగాల కల్పన, వివాహాలకు ఆర్థిక సాయంతో పాటు, మరణాల సందర్భంలోనూ అండగా నిలుస్తున్నాం. రాష్ట్రంలో నాలుగేళ్లుగా నడుస్తున్న విధ్వంసపాలనపై ప్రాణాలు పణంగా పెట్టి పోరాడుతున్న టీడీపీ కార్యకర్తలకు అండగా నిలుస్తామని మహానాడు వేదికగా తీర్మానం చేస్తున్నాం. – నారా చంద్రబాబునాయుడు

**యువగళం చైత్రయాత్ర**

ఇప్పటి వరకు నడిచిన దూరం: **2926.4** కి.మీ.

30-11-2023 నడిచిన దూరం: **21.5** కి.మీ.

# కాంగ్రెస్ వైపు మొగ్గు చూపిన తెలంగాణ ఓటర్లు

## మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో భాజపా ముందంజ • ఛత్తీస్‌ఘడ్‌లో కాంగ్రెస్, మిజోరాంలో హంగ్



- తెలంగాణలో 15 ఎగ్జిట్ పోల్ సర్వేల్లో 9 కాంగ్రెస్‌కు అనుకూలం
- రెండింటిలోనే భారాస ముందంజ, స్పష్టతనివ్వని 4 సర్వేలు
- మధ్యప్రదేశ్ లో 6 సర్వేల్లో 2 బీజేపీకి అనుకూలం, హంగ్ సూచించిన మరో నాలుగు
- గట్టి పోటీ ఇచ్చిన కాంగ్రెస్ కు రెండు సర్వేల్లో ఆధిక్యత
- భాజపా ఒడిలోకి రానున్న రాజస్థాన్
- అధికార కాంగ్రెస్ వైపు మరోసారి మొగ్గనున్న ఛత్తీస్ ఘడ్

2

## బీసీలకు ఎవరేం చేశారో

# బహిరంగ చర్చకు సిద్ధమా?



- బస్సు యాత్ర బ్యాచ్‌కి నారా లోకేష్ సవాల్
- కల్లుగీత కార్మికులకు మద్యం షాపుల్లో రిజర్వేషన్
- 50 ఏళ్లు దాటిన గీత కార్మికులకు పెన్షన్ ఇస్తాం
- శెట్టిబలిజలతో ముఖాముఖిలో యువనేత లోకేష్

5



తిరుమల శ్రీవారి దర్శనం కోసం వచ్చిన టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకి గురువారం రేణిగుంట ఎయిర్ పోర్ట్‌లో ఘనస్వాగతం పలికిన పార్టీ నేతలు, కార్యకర్తలు. టీడీపీ అధినేత రాకతో విమానాశ్రయం వద్ద భారీ కోలాహలం నెలకొంది.

## నేడు తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్న చంద్రబాబు

టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకోనున్నారు. శ్రీవారి దర్శనం అనంతరం తిరుమల నుంచి బయలుదేరి మధ్యాహ్నం గన్నవరం విమానాశ్రయానికి చేరుకుని ఉండవల్లిలోని తన నివాసానికి వెళతారు.

డిసెంబర్ 2వ తేదీన విజయవాడలో ఇంద్రకీలాద్రిపై కొలువైఉన్న కనకదుర్గ అమ్మవారిని దర్శించుకుంటారు. 3వ తేదీన విశాఖ వెళ్లి సింహాచలం అప్పన్న స్వామి దర్శనం చేసుకుంటారు. అదే విధంగా ఈ నెల 5వ తేదీన శ్రీశైలం వెళ్లి మల్లన్న స్వామిని దర్శించుకుంటారు.

### పొన్నవోలుపై కోర్టు ధిక్కరణ

## కేసు నమోదు చేయాలి: వర్ల

ఏఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డిపై సీఎస్ జవహర్‌రెడ్డికి పిర్యాదు చేసిన టీడీపీ బృందం

9

## తెలంగాణలో తగ్గిన పోలింగ్

- గత ఎన్నికల్లో పోల్చితే స్వల్పంగా తగ్గుదల
- గతంలో 73 శాతం... ఈసారి 70.60 శాతం
- మెదక్‌లో అత్యధికం... హైదరాబాద్‌లో అత్యల్పం

14

### చంద్రబాబు ఫైబర్ నెట్ బెయిల్‌పై

## విచారణ 12కు వాయిదా

- ఆ లోగా సెక్షన్ 17ఏ పై తీర్పునిస్తామన్న సుప్రీం కోర్టు ధర్మాసనం
- తదుపరి విచారణ వరకు చంద్రబాబును అరెస్టు చేయకూడదు
- 17 ఏ తీర్పు అనుకూలంగా వస్తే కేసులన్నీ రద్దు

2



### నాలుగున్నరేళ్లలో జగన్‌రెడ్డి

## బీసీలకు చేసింది శూన్యం

ఎన్నికలు సమీపిస్తున్నాయనే బీసీల జపం మొదలెట్టాడు: బుద్దా

- జగన్ భజన చేసే 50 మంది బీసీలకు పదవులిస్తే మొత్తం బీసీ వర్గాన్ని ఉద్ధరించినట్టు కాదు
- బీసీ మంత్రుల బస్సుయాత్ర.. బేవార్స్ యాత్రగా నిలుస్తుంది
- సజ్జల రామకృష్ణారెడ్డికి ఏం అధికారం ఉందని బీసీల గురించి మాట్లాడుతున్నాడు
- బీసీలపై జగన్ రెడ్డి, ఆయన సామంత రెడ్ల పెత్తనమేంటి?
- తెలుగుదేశానికి పడే బీసీల ఓట్లు తొలగించడానికే జగన్ కులగణన అంటున్నాడు

9

చైతన్యరథం

ఎస్ఐ నియామకాలపై

# హైకోర్టు కీలక ఉత్తర్వులు

**ఎత్తు కొలతకు అభ్యర్థులందరూ 4న హాజరు కావాలని ఆదేశం**




అమరావతి: పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ నియామకాలపై హైకోర్టు కీలక ఉత్తర్వులు ఇచ్చింది. ఎత్తు కొలిచే విషయంలో అన్యాయం జరిగిందంటూ అభ్యర్థులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. గతంలో రిజర్వ్ సబ్ ఇన్స్‌పెక్టర్‌గా పని చేసిన వ్యక్తిని కూడా ఎత్తు సరిపోలేదంటూ తిరస్కరించారని పిటీషనర్ తరపు న్యాయవాది జడ శ్రవణ్ కుమార్ ప్రమాణ పత్రం దాఖలు చేశారు. గతంలో అభ్యర్థులందరి ఎత్తు తన సమక్షంలోనే తీసుకుంటామంటూ హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా పిటిషనర్లందరూ సిద్ధంగా ఉన్నారని న్యాయవాది హైకోర్టుకు నివేదించారు. 2019లో ఎత్తు విషయంలో క్వాలిఫై అయిన అభ్యర్థులు 2023లో అనర్హత సాధించడంపై గతంలో హైకోర్టులో వాదనలు జరిగాయని, పూర్తి స్థాయి విచారణ తరువాత ఎస్ఐ ఫలితాలు నిలుపుదల చేయాలి అంటూ సింగిల్ జడ్జి ఉత్తర్వులు ఇచ్చిందని జడ శ్రవణ్ కుమార్ తెలిపారు. ఆ ఉత్తర్వులను సవాలు చేస్తూ డివిజన్ బెంచ్‌కు రాష్ట్ర ప్రభుత్వం అప్పీలు చేసిందన్నారు. అయితే అభ్యర్థులు ఎత్తు విషయంలో తామే నిర్ణయం తీసుకుంటామంటూ ప్రతి అభ్యర్థిని హైకోర్టుకు రావాల్సిందిగా రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఆదేశించిందని చెబుతూ దీనికి అనుగుణంగా అందరి అభ్యర్థుల తరపున న్యాయవాది జడ శ్రావణ్ కుమార్ ప్రమాణ పత్రం దాఖలు చేశారు. దీంతో పిటిషనర్లు అందరూ సోమవారం కోర్టు ముందు హాజరు కావాల్సిందిగా రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది.

## టీడీపీ నేత మహాసేన రాజేష్‌కు భారీ ఊరట

**టీవీ 9 చానల్ కేసులో 41ఏ నోటీసులు ఇవ్వాలన్న హైకోర్టు**

అమరావతి: టీడీపీ నేత మహాసేన రాజేష్‌కు ఏపీ హైకోర్టులో భారీ ఊరట లభించింది. టీవీ 9చానల్ యాంకర్, కంపెనీ సెక్రటరీ పెట్టిన కేసుల్లో ముందస్తు బెయిల్ కోసం రాజేష్ హైకోర్టును ఆశ్రయించగా.. గురువారం విచారణకు వచ్చింది. రాజేష్ తరపున న్యాయవాది ఉమేష్ చంద్ర వాదనలు వినిపించారు. మహాసేన రాజేష్ విషయంలో సీఆర్పీసీలోని 41ఏ ప్రకారం నోటీసులు ఇవ్వాలని హైకోర్ట్ ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. కాగా.. ఇదే కేసులో తెలంగాణ హైకోర్టులో రాజేష్‌కు ముందస్తు బెయిల్ మంజూరు అయిన విషయం తెలిసిందే.

చంద్రబాబు ఫైబర్ నెట్ బెయిల్‌పై

# విచారణ 12కు వాయిదా



ఫైబర్ నెట్ కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ తెదేపా అధినేత, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు దాఖ లు చేసిన పిటిషన్‌పై విచారణను సుప్రీం కోర్టు ద్విసభ్య ధర్మాసనం డిసెంబర్ 12కు వాయిదా వేసింది. సీఐడీ నమోదు చేసిన స్కిల్ డెవలప్ మెంట్ కేసును రద్దు చేయాలని కోరుతూ చంద్రబాబు దాఖలు చేసిన 'క్వాష్' పిటిషన్‌పై తీర్పును రాస్తున్నామని న్యాయమూర్తులు అనురద్ధ బోస్, బేలా త్రివేదీలతో కూడిన ధర్మాసనం నిన్న ఫైబర్ నెట్ కేసులో బెయిల్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా వెల్లడించింది.

నిన్న క్లుప్తంగా జరిగిన విచారణ సందర్భంగా.. ఫైబర్ నెట్ కేసులో బెయిల్ పిటిషన్ విచారణను వాయిదా వేస్తే అప్పటి వరకు చంద్రబాబును రాష్ట్ర సీఐడీ అరెస్టు చేయరాదని గతంలో జరిగిన ఏర్పాటును కొనసాగించాలని చంద్రబాబు తరపు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా కోరారు. అందుకు సీఐడీ తరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహద్గీ అంగీకరించడంతో డిసెంబర్ 12 వరకు సీఐడీ చంద్రబాబును అరెస్టు చేయదు.

అవినీతి నిరోధక సవరణ చట్టం, 2018 లోని సెక్షన్ 17 ఏ ప్రకారం గవర్నర్ అనుమతి తీసుకోకుండా తమపై సీఐడీ స్కిల్ కేసును నమోదు చేసినందున ఆ కేసును రద్దు చేయాలంటూ చంద్రబాబు చేసిన అభ్యర్థనను రాష్ట్ర హైకోర్టు తిరస్కరించడంతో ఆయన సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దీపావళి సెలవులకు ముందు సుప్రీం కోర్టులో 17 ఏ పై ఇరుపక్షాల వాదనలు ముగియటంతో ద్విసభ్య ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. అదే సమయంలో ఫైబర్ నెట్ కేసులో బెయిలు విషయం సుప్రీం కోర్టులో విచారణకు రాగా.. ఇరు పక్షాలు తమ వాదనలు వినిపించే అవకాశం రాలేదు. ముందస్తు బెయిల్ విషయంపై తదుపరి విచారణను డిసెంబర్ 30కి వాయిదా వేసిన ధర్మాసనం అంతకు ముందే 17 ఏ పై తీర్పునిస్తామని స్పష్టం చేసింది. అదేరీతిలో నిన్నటి విచారణ సందర్భంగా డిసెంబర్ 12 లోగా కీలకమైన 17 ఏ తీర్పును ఇస్తామని ధర్మాసనం మరలా సూచించింది.

17 ఏ పై సుప్రీం కోర్టు తీర్పు చంద్రబాబుకు అనుకూలంగా వస్తే ఆయనపై సీఐడీ అక్రమంగా ఇప్పటికే బెయిల్ వచ్చిన నమోదు చేసిన 6 కేసులు (ఇప్పటికే బెయిల్ వచ్చిన అంగళ్లు కేసు తప్ప) వీగిపోతాయని న్యాయ కోవిదుల అభిప్రాయం.

## ఇసుక కేసులో చంద్రబాబు బెయిల్‌పై విచారణ 6కు వాయిదా

అమరావతి: ఇసుక కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను హైకోర్టు డిసెంబర్ 6కు వాయిదా వేసింది. గురువారం ఏపీ హైకోర్టులో చంద్రబాబు ముందస్తు బెయి ల్ పిటిషన్‌పై సీఐడీ తరపున అడ్వకేట్ జనరల్ వాదనలు వినిపించాల్సి ఉంది. అయితే తమకు మరింత గడువు కావా లని కోర్టును సీఐడీ న్యాయవాది కోరారు. దీనిపై చంద్రబాబు తరపున న్యాయ వాదులు అభ్యంతరం వ్యక్తం చేశారు. తాము వాదనలు పూర్తి చేశామని, సీఐడీ తరపు న్యాయవాదులు కావాలనే ఆలస్యం చేస్తున్నారని చంద్రబాబు తరపు న్యాయ వాదులు కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. వాదనలు విన్న హైకోర్టు సీఐడీ తరపున వాదనల కోసం డిసెంబర్ 6కు విచారణ ను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది.

# కాంగ్రెస్ వైపు మొగ్గు చూపిన తెలంగాణ ఓటర్లు

శాసనసభ ఎన్నికల ప్రక్రియ ముగిసిన 5 రాష్ట్రాల్లో డిసెంబర్ 3న వెల్లడయ్యే వాస్తవ ఫలితాలను సూచించే దిశగా ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను వివిధ టీవీ మీడియా ఛానళ్లు, సంస్థలు నిన్న సాయంత్రం వెల్లడించాయి.

వాటి అంచనాల మేరకు తెలంగాణ కాంగ్రెస్ వైపు మొగ్గినట్లు వెల్లడైంది. అక్కడ జరిగిన పోలింగ్ సరళిపై జరిగిన మొత్తం 15 ఎగ్జిట్ పోల్స్ ఫలితాల్లో 9 కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్నాయి. కేవలం రెండింటిలోనే అధికార భారతీయ రాష్ట్ర సమితి (భారాస) ఆధిక్యతను కనబరచింది. 4 సర్వేలు ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ రాకపోవచ్చని సూచించాయి.

### తెలంగాణలో ఎవరికి ఎన్ని సీట్లు?

వివిధ సంస్థల సర్వేల ప్రకారం 119 స్థానాలున్న శాసనసభలో కాంగ్రెస్ కనిష్టంగా 34 నుండి 79 స్థానాల వరకు సాధించవచ్చని, అధికార భారాస 22 నుంచి 68 సీట్లు గెలవవచ్చని వెల్లడైంది. తెలంగాణలో గట్టి పోటీ ఇవ్వాలనుకున్న భారతీయ జనతా పార్టీ 2 నుంచి 13 స్థానాలు, ఎంఐఎం 5 నుంచి 9 స్థానాలు గెలుచుకోవచ్చని ఎగ్జిట్ పోల్స్ వెల్లడించాయి.

### డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం?

ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు వెల్లడైన వెంటనే తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 9న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటౌతుందని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజల చైతన్యంపై తమకు నమ్మకం ఉందని, పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు తీవ్రంగా శ్రమించారని, ప్రభుత్వం ఏర్పాటు విషయంలో కాంగ్రెస్ అధిష్టానం తీసుకునే ఏ నిర్ణయానికైనా కట్టుబడి ఉంటామని రేవంత్‌రెడ్డి అన్నారు. ఎగ్జిట్ పోల్స్ ఓ రబ్బిష్ అని అంటున్న మంత్రి కేటీఆర్ అవి నిజమైతే క్షమాపణ చెబుతారా? అని ప్రశ్నించారు.

ఎగ్జిట్ పోల్స్ తమకు వ్యతిరేకంగా రావటం ఇది తొలిసారి కాదని, 70కి పైగా స్థానాలతో భారాస అధికారంలోకి వస్తుందని మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. 2018లో టీఆర్ఎస్ ఓడిపోతుందని పలు ఎగ్జిట్ పోల్స్ సూచించాయని, ఒకటి మాత్రమే తమకు అనుకూలంగా వచ్చిందని ఆయన అన్నారు.

హంగ్ అసెంబ్లీ ఏర్పడితే ఎవరికి మద్దతు ఇవ్వాలో భాజపా అధిష్టానం నిర్ణయిస్తుందని రాష్ట్ర పార్టీ మాజీ అధ్యక్షులు బండి సంజయ్ అన్నారు.

### మధ్యప్రదేశ్

230 సీట్లతో కూడిన మధ్యప్రదేశ్ శాసనసభలో 2 ఎగ్జిట్ పోల్స్ ఫలితాల ప్రకారం కనిష్టంగా 118 నుండి 151 సీట్లతో భాజపా మరలా ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. ఎవరికీ స్పష్టమైన మెజార్టీ రాకపోవచ్చని మరో 4 ఫలితాలు సూచించాయి. మొత్తం 6 ఎగ్జిట్ పోల్స్ ఫలితాల మేరకు భాజపా కనిష్టంగా 95 స్థానాలు గెలవవచ్చు. సర్వే సూత్రాల ప్రకారం ఆమోదించబడే తప్పొప్పుల మేరకు హంగ్‌ను సూచించిన 4 ఫలితాల్లో కాంగ్రెస్ గరిష్టంగా 121 సీట్లు గెలవవచ్చు. నిన్న వెల్లడైన ఎగ్జిట్ పోల్స్ మేరకు మధ్యప్రదేశ్ లో కాంగ్రెస్ సాధించనున్న కనీస సీట్లు 74. నాలుగు ఎగ్జిట్ పోల్స్ హంగ్ అసెంబ్లీ ఏర్పాటు అవకాశాన్ని సూచించటంతో కాంగ్రెస్ గట్టి పోటీ ఇచ్చినట్లు వెల్లడౌతోంది.

### రాజస్థాన్

200 సీట్లు కలిగిన రాజస్థాన్ శాసనసభలో 199 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో 3 ఎగ్జిట్ పోల్స్ సర్వేలు నిర్వహించబడగా.. రెండు సర్వేల్లో ప్రతిపక్ష భాజపా స్పష్టమైన మెజార్టీ పొందే దిశలో ఉండగా ఒక సర్వే మాత్రం హంగ్ అసెంబ్లీ సంభావనను సూచించింది. భాజపా వంద నుంచి 128స్థానాలు గెలవవచ్చని ఎగ్జిట్‌పోల్స్‌సూచించాయి.ఒకసర్వే మాత్రం భాజపా 100–110 స్థానాలు, అధికార కాంగ్రెస్ 90–100 సీట్లు గెలవవచ్చని సూచించింది. దాదాపు 13మంది స్వతంత్ర్య అభ్యర్థులు గెలవవచ్చని ఎగ్జిట్ పోల్స్ తెలిపాయి.

### ఛత్తీస్ ఘడ్

90 స్థానాలున్న ఈ రాష్ట్ర శాసనసభలో అధికార కాంగ్రెస్ పార్టీ మరలా పాగా వేయొచ్చని ఎగ్జిట్ పోల్స్ సూచించాయి. మొత్తం 8 ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు లభించగా అందులో 6 కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వచ్చాయి. హంగ్ అసెంబ్లీ ఏర్పడవచ్చని రెండు సర్వేలు సంకేతాలిచ్చాయి. అధికార కాంగ్రెస్ 42 నుంచి 64 సీట్లు గెలిచే అవకాశం ఉండగా, ప్రతిపక్ష బీజేపీ 29 నుండి 48 సీట్లకే పరిమితం కావచ్చు.

### మిజోరాం

40 స్థానాలున్న మిజోరాం శాసనసభలో ప్రతిష్టంభన ఏర్పడవచ్చని 2 ఎగ్జిట్ పోల్స్ సూచించాయి. అధికార మిజో నేషనల్ ఫ్రంట్ 10 నుంచి 14 స్థానాలు, జడ్పీయం 10 నుంచి 20 స్థానాలు, కాంగ్రెస్ 5 నుంచి 10, బీజేపీ 2 స్థానాల వరకు గెలవవచ్చని అవి తెలిపాయి.

**వివిధ సర్వేలు వెల్లడించిన ఎగ్జిట్ పోల్స్‌లో వివిధ పార్టీలు తెలంగాణలో సాధించనున్న సీట్ల వివరాలు :**

| సర్వే సంస్థ | కాంగ్రెస్ | భారాస | భాజపా | ఎంఐఎం |
|---|---|---|---|---|
| ఇండియా టీవీ - సీఎన్ఎక్స్ | 63-79 | 31-47 | 0-2 | 5-7 |
| చాణక్య | 67-78 | 22-31 | 6-9 | 6-7 |
| పొలిటికల్ ట్రెండ్స్ & స్ట్రాటజీస్ | 65-68 | 35-40 | 7-10 | 6 |
| పీటీఎస్ | 65-68 | 35-40 | 7-10 | 6-7 |
| ఆరా | 58-67 | 41-49 | 5-7 | 7-9 |
| సీ ప్యాక్ | 65 | 41 | 4 | 5 |
| జన్ కీ బాత్ | 48-64 | 42-55 | 7-13 | 4-7 |
| రాష్ట్ర | 51-62 | 40-50 | 8-12 | 7 |
| సీఎన్ఎన్ -న్యూస్18 | 60 | 48 | 5 | 6 |
| పీఎస్ జీ | 49-54 | 53-58 | 4-6 | 6-7 |
| శ్రీ ఆత్మసాక్షి | 48-51 | 58-63 | 7-8 | 7-9 |
| న్యూస్ ఎక్స్ | 44 | 64 | 6 | 5 |
| థర్డ్ విజన్ | 34-40 | 61-68 | 3-5 | 5-8 |
| పొలిటికల్ గ్రాఫ్ | 38 | 68 | 5 | 8 |

చైతన్యరథం

# యువగళం-జనవాణి 213వ రోజు




## 30-11 -2023

**చొల్లంగిపేట, తాళ్లరేవు మండలం, ముమ్మిడివరం నియోజకవర్గం, కాకినాడ జిల్లా.**

**గజదొంగకు అధికారమివ్వడం వల్లే రాష్ట్ర ప్రజలకు అంతులేని కష్టాలు**

ఈరోజు సుంకరపాలెం క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభించాను. గత మూడురోజులుగా కుటుంబసభ్యుడి మాదిరిగా ముమ్మిడివరం నియోజకవర్గ ప్రజలు నాపై చూపుతున్న ప్రేమాభిమానాలు ఎన్నడూ మరువలేను. దారిపొడవునా వివిధవర్గాల ప్రజలు తాము పడుతున్న ఇబ్బందులను వింటుంటే సైకోపాలనలో జనంఎంతలా విసిగిపోయారో అర్థమైంది. మార్గమధ్యలో తాళ్లరేవు గాంధీనగర్‌కు చెందిన నీలిమ అనే చెల్లి తమ సమస్యను తెలియజేస్తూ...నేను రెండేళ్ల క్రితం టీటీసీ పూర్తి చేశాను. డీఎస్సీ కోసం ఎదురు చూస్తున్నాను. ఇప్పటి వరకు నోటిఫికేషన్ రాలేదు. ఇంటి వద్దే ఉంటూ డిఎస్సీకి ప్రిపేర్ అవుతున్నానని తెలిపింది. ప్రత్తిపాడు నియోజకవర్గం వెంకటనగర్‌కు చెందిన నానాజీ అనే తమ్ముడు పాదయాత్రలో నన్ను కలిసి కృతజ్ఞతలు చెబుతూ...నేను అనంతపురం జిల్లాలోని కియా అనుబంధ సంస్థ ఎస్ఎల్ఎపీలో ఉద్యోగం చేస్తున్నాను. నెలకు రూ.35వేలు జీతం వస్తోంది. పరిశ్రమలు వస్తేనే మాలాంటి యువతకు ఉద్యోగాలు వస్తాయి. కియాలో ఉద్యోగం చేస్తున్నందుకు సంతోషంగా ఉంది, చంద్రబాబుగారి చలవవల్లే నేను ఉద్యోగం పొందగలిగానని చెప్పాడు. చంద్రబాబునాయుడు అంటేనే అభివృద్ధికి బ్రాండ్. 2014లో రాజధాని లేని రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి, అహోరాత్రులు శ్రమించి అభివృద్ధి చెందిన రాష్ట్రాల సరసన చేర్చగలిగారు. కియా,హెచ్ సిఎల్, ఫ్యాక్స్ కాన్,సెల్ కాన్,అపోలో టైర్స్ వంటిఎన్నో పరిశ్రమలను రాష్ట్రానికి రప్పించి ఉద్యోగాల పంట పండించారు. నాలుగున్నరేళ్ల జగన్ పాలనలో జె-ట్యాక్స్ కోసం అమర్ రాజా, ఫ్యాక్స్ కాన్, లులూ, జాకీ వంటి పరిశ్రమలను పక్క రాష్ట్రాలకు తరిమేశారు. అభివృద్ధి ప్రధాతకు, అవినీతి పాలకుడికి తేడా ఏమిటో విజ్ఞులైన రాష్ట్రప్రజలు గుర్తించాల్సి ఉంది.

పాదయాత్ర దారిలో మల్లవరానికి చెందిన నారాయణరాజు అనే రైతన్న తమ కష్టాలను చెబుతూ... నేను ఐదెకరాలు వరి నాటాను. దిగుబడి సరిగా రాలేదు. ఇన్ పుట్ సబ్సీడీ కూడా ఇవ్వలేదు. ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేసి డబ్బులు సమయానికి ఇవ్వడం లేదు. దీంతో తక్కువ ధరకు మిల్లర్లకే అమ్ముకోవాల్సి వస్తోందని చెప్పాడు. జార్జిపేట సర్పంచ్ గుత్తుల సత్యవాణి తమ సమస్యను చెబుతూ... పంచాయతీ ఖాతాలో పడిన రూ.2 కోట్ల నిధులను ప్రభుత్వం విద్యుత్ బకాయిల కింద జమ చేసుకుంది. గ్రామానికి సేవ చేయాలని ఎన్నో వ్యయ,ప్రయాసలతో సర్పంచ్ గా గెలిచాను. విద్యుత్ దీపాలు, పారిశుధ్యం, నీటి సౌకర్యానికి రూ.10లక్షల సొంత డబ్బు ఖర్చుచేశాను. నేను గతంలోనూ సర్పంచ్ గా చేశాను కానీ ఇప్పుడున్న దుస్థితి ఎన్నడూ చూడలేదని ఆవేదన వ్యక్తం చేసింది. గ్రామ పంచాయతీలకు కేంద్రం విడుదల చేసిన 14,15 ఫైనాన్స్ కమిషన్ నిధులు రూ.9వేల కోట్లను జగన్ ప్రభుత్వం దొంగిలించింది. సూట్ కేసు కంపెనీలతో రూ.43వేలు కొట్టేసిన గజదొంగకు అధికారమివ్వడం వల్లే స్థానిక సంస్థలు ఇబ్బందుల్లో కూరుకుపోయాయి.

కోరంగిలో శెట్టిబలిజ సోదరులతో ముఖాముఖి సమావేశమై వారి సాధకబాధకాలు విన్నాను. వేణుగోపాల్ అనే అన్న మాట్లాడుతూ ఎక్సయిజ్ అధికారులకు టార్గెట్లు పెట్టడంతో గీతకార్మికులపై పీడీ యాక్ట్ పెట్టి హింసిస్తున్నారు. చీప్ లిక్కర్ ను అమ్ముకోవడానికే ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని చెప్పాడు. బాబూరావు మాట్లాడుతూ... గతంలో కల్లుగీత కార్మికులకు ఆదరణ ద్వారా పనిముట్లు ఇచ్చారు. ప్రభుత్వం మారాక ఏమీ రావడం లేదు. చెట్లు ఎక్కే ప్రమాదకర వృత్తిలో ఉండటంతో 50 ఏళ్లు వచ్చేసరికి నరాలు సచ్చుబడిపోతున్నాయి. నేను చెట్టుపైనుండి పడి దెబ్బలు తగిలినా పరిహారం రాలేదని వాపోయాడు. త్రిమూర్తులు మాట్లాడుతూ... కల్లుగీత కార్మికులకు ఎన్టీఆర్ హయాంలో జీవో నంబర్ 39 ద్వారా చెట్లు పెంచుకునేందుకు 5 ఎకరాలు కేటాయించారు. చంద్రబాబు కూడా కొంతమందికి అందించారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక ఆ జిఓ రద్దు చేసిందని చెప్పాడు. సత్యనారాయణ మాట్లాడుతూ... ఎయిడెడ్ విద్యాసంస్థలను మూసేయడంతో శెట్టిబలిజలకు చదువు భారంగా మారిందన్నాడు. శివతేజ మాట్లాడుతూ... గీత కార్మికులు 45 ఏళ్లు దాటాక చెట్లు ఎక్కలేకపోతున్నారు. 50ఏళ్లకేపెన్షన్ అందించాలని విన్నవించాడు. కుమార్ మాట్లాడుతూ... జగన్ ప్రభుత్వం కులానికొక కుర్చీల్లేని కార్పొరేషన్లను ఏర్పాటుచేసి దగా చేసిందని, మీరు అధికారంలోకి వచ్చాక నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశాడు. తెలుగుదేశం పార్టీ బిసిలకు పుట్టినిల్లు లాంటింది. గత టిడిపి ప్రభుత్వ హయాంలో కల్లుగీత కార్మికులకు ఫెడరేషన్ ద్వారా 105 కోట్లు ఖర్చుచేశాం. చంద్రబాబు నేతృత్వంలో రాబోయే ప్రజాప్రభుత్వం శెట్టిబలిజ సోదరులకు అండగా నిలుస్తుందని నేను మాట ఇస్తున్నాను.

Yours
Nara Lokesh

## యువగళం పాదయాత్ర షెడ్యూల్

**ఇప్పటి వరకు నడిచిన దూరం: 2926.4 కి.మీ.**

**గురువారం నడిచిన దూరం: 21.5 కి.మీ.**

**214వ రోజు 1-12-2023) కాకినాడ సిటీ/కాకినాడ రూరల్ అసెంబ్లీ నియోజకవర్గాలు**

**ఉదయం**

8.00 - చొల్లంగిపేట క్యాంప్‌సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభం.
8.15 - గురజనాపల్లి సెంటర్ వద్ద పాదయాత్ర కాకినాడ రూరల్ లోకి ప్రవేశం.
9.15 - కాకినాడ రూరల్ డ్రైవర్స్ కాలనీలో స్థానికులతో మాటామంతీ.
9.40 - కాకినాడ సిటీ అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశం.
9.45 - కాకినాడ బాలయోగి విగ్రహం వద్ద డీప్ వాటర్ పోర్టు వర్కర్లతో సమావేశం.
10.00 - ఎంఎస్ ఎన్ చారిటీస్ వద్ద స్థానికులతో మాటామంతీ.
10.30 - ఘాటీ సెంటర్‌లో లారీ అసోసియేషన్ ప్రతినిధులతో భేటీ.
11.30 - సినిమారోడ్డులో వ్యాన్ యూనియన్ ప్రతినిధులతో సమావేశం.
11.35 - సాయిబాబా మార్కెట్ సెంటర్‌లో డ్వాక్రా మహిళలు, ఉద్యోగులతో భేటీ.
11.40 - కామాక్షిదేవి గుడివద్ద అగ్రిగోల్డ్ బాధితులతో సమావేశం.
12.10 - కల్పన సెంటర్‌లో స్థానికులతో మాటామంతీ.
12.20 - ఆనందభారతి గ్రౌండ్స్ గాంధీ విగ్రహం సెంటర్‌లో మహిళలతో భేటీ.
12.25 - వైఎస్సార్ బ్రిడ్జి వద్ద ఎస్సీ సామాజికవర్గీయులతో సమావేశం.
12.55 - కోకిల సెంటర్‌లో దివ్యాంగులతో సమావేశం.
1.25 - ఆర్ ఎంసి గ్రౌండ్స్ వద్ద భోజన విరామం.

**సాయంత్రం**

4.00 - ఆర్ఎంసి గ్రౌండ్స్‌వద్ద నుంచి పాదయాత్ర కొనసాగింపు.
4.15 - ఓల్డ్ ఎస్పీ ఆఫీసు వద్ద యువతతో సమావేశం.
4.45 - నాగమల్లితోట జంక్షన్‌లో విద్యార్థులు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులతో భేటీ.
5.35 - కాకినాడ రూరల్ నియోజకవర్గంలో ప్రవేశం.
5.40 - సర్పవరం జంక్షన్‌లో బహిరంగసభ, యువనేత లోకేష్ ప్రసంగం.
8.35 - యార్లగడ్డ గార్డెన్స్ విడిది కేంద్రంలో బస.

# యెడ్యూరప్పకు జెడ్ కేటగిరీ సెక్యూరిటీ

## కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ: కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి బీఎస్ యెడ్యూరప్పకు జెడ్ కేటగిరీ సెక్యూరిటీ కల్పిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. యెడ్యూరప్ప భద్రత పెంచుతున్నట్లు కేంద్ర హోం శాఖ గురువారం తెలిపింది. ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. మాజీ సీఎం యెడ్యూరప్పకు తీవ్రవాదుల నుంచి ముప్పు పొంచి ఉందన్న నిఘా వర్గాలు నివేదించాయని , దీంతో ఆయనకు జెడ్ కేటగిరీ సెక్యూరిటీ కల్పించాలని నిర్ణయించినట్లు స్పష్టం చేసింది. అయితే ఈ జెడ్ కేటగిరీ సెక్యూరిటీ కేవలం కర్ణాటక రాష్ట్రం వరకే అందుబాటులో ఉంటుందని తెలిపింది. యెడ్యూరప్ప కర్ణాటకలో ప్రస్తుతం బీజేపీకి కీలకమైన నాయకుడిగా ఉన్నారు.

గతంలో కర్ణాటకలో ఆ పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చిన ఘనత కూడా యెడ్యూరప్పదే కావడం విశేషం. తరువాతి కాలంలో ఆయనను సీఎంగా తొలగించి బస్వరాజ్ బొమ్మైకి పార్టీ పగ్గాలు ఇచ్చింది. కానీ ఇటీవల రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ చేతిలో బీజేపీ ఓటమి పాలైంది. దీంతో యెడ్యూరప్పను తొలగించడం వల్లనే పార్టీకి తీరని నష్టం వాటిల్లిందని బీజేపీ తెలుసుకుంది. స్టార్ క్యాంపెయినర్ లిస్టులో మాజీ సీఎంను చేర్చింది. యెడ్యూరప్ప సారథ్యంలో త్వరలో జరిగే సార్వత్రిక లోక్ సభ ఎన్నికల్లో బీజేపీకి పూర్వ వైభవం తీసుకు రావాలని నిర్ణయం తీసుకున్నారు. కర్ణాటక రాష్ట్రమంతటా పర్యటించేందుకు నిర్ణయం తీసుకున్నారు. దీంతో ఆయనకు జెడ్ కేటగిరీ సెక్యూరిటీ కల్పిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఆ మేరకు సీఆర్పీఎఫ్ కు ఆదేశాలు జారీ చేసినట్లు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

# X COUNTER

## ఎన్ని సార్లు నిరుద్యోగులను మోసం చేస్తారు?

**విజయసాయిరెడ్డికి తెలుగుయువత నేత బండారు వంశీకృష్ణ చురకలు.**

అమరావతి (చైతన్యరథం): ఎక్స్ వేదికగా వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డికి తెలుగుయువత నేత బండారు వంశీకృష్ణ చురకలు అంటించారు. నవంబర్ 2 2023 సాయంత్రం 4 గంటలకు నవంబర్ చివరికల్లా గ్రూప్ 1లో 100 పోస్టులకు గ్రూప్ 2లో 900 పోస్టులకు 2200 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇస్తున్నారని నిరుద్యోగులకు శుభవార్త అని చేసిన పోస్ట్ చూపుతూ నవంబర్ ముగిసింది కాబట్టి నిరుద్యోగులకు సమాధానం చెప్పాలని బండారు వంశీకృష్ణ ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక నిరుద్యోగ యువత ఆత్మహత్యలు పెరిగాయని, ఇలాంటి పనికిమాలిన పోస్టులు పెట్టి నిరుద్యోగ యువత జీవితాలతో ఆడుకోవద్దని అన్నారు. మరో 100 రోజుల్లో వైసీపీ ఉద్యోగం పీకి ఇంట్లో కూర్చోబెట్టడానికి నిరుద్యోగులు సిద్ధం గా ఉన్నారని వంశీ అన్నారు.

# ఓట్ల కోసమే సాగర్ వివాదం

## జగన్ ప్రభుత్వంపై పురందేశ్వరి మండిపాటు

జగన్ మోహన్‌రెడ్డి సర్కార్‌పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఫైర్ అయ్యారు. నాగార్జున సాగర్ వద్దకు పోలీసులను పంపడం చాలా ఘోరం అన్నారు. నాలుగున్నరేళ్లుగా పట్టించు కోకుండా ఇప్పుడు ఎందుకు హడావుడి చేస్తున్నారంటూ విమర్శించారు. గతంలో ఏపీ, తెలంగాణ అధికారులు ఈ విషయంలో ఘర్షణ పడ్డారని ఆమె గుర్తు చేశారు. ఇప్పుడు మళ్లీ రెండు రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టేలా చేస్తారా? అని దుయ్యబట్టారు. ఎన్నికల నేపథ్యంలో ఓట్ల కోసమే ఈ వివాదం చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ ప్రభుత్వం చర్యలను బీజేపీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.

ప్రస్తుతం రాష్ట్రంలో 400 మండలాల్లో కరవు విలయతాండవం చేస్తుందన్నారు. కానీ, ప్రభుత్వం మాత్రం కేవలం 100 మండలాల్లోనే కరువు ఉందని చెప్పడం రైతులను అవమానించడమేనని తెలిపారు. కరవు విషయంలో క్యాబినెట్‌లో కూడా చర్చ జరగకపోవడం శోచనీయం అన్నారు. అసలు ఏపీలో వ్యవసాయ శాఖ మంత్రి ఎవరు అంటే ప్రజలు వెతుక్కుంటున్నారని దుయ్యబట్టారు. రైతులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని చెప్పుకొచ్చారు.

# కేసీఆర్, జగన్ కుట్ర:

## సీపీఐ రామకృష్ణ

నాగార్జునసాగర్ డ్యామ్ పై ఏపీ పోలీసులు ముళ్లకంచెలు వేసిన ఘటన తెలంగాణ ఎన్నికల పోలింగ్ సమయంలో కలకలం రేపుతోంది. ఈ ఘటనపై ఏపీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ స్పందిస్తూ తెలంగాణ, ఏపీ ముఖ్యమంత్రులు కేసీఆర్, జగన్ లపై మండిపడ్డారు. సాగర్ వద్ద ఏపీ, తెలంగాణ పోలీసుల మధ్య ఘర్షణ వాతావరణం సృష్టించడం వెనుక ఎన్నికల్లో లబ్ధి పొందాలనే కుట్ర ఉందని ఆయన ఆరోపించారు. పట్టిసీమలో నీళ్లు ఉన్నప్పటికీ ఇవ్వడానికి జగన్ కు మనస్కరించడం లేదని ఆయన అన్నారు. తెలంగాణలో మరోసారి సెంటిమెంట్ ద్వారా లబ్ధిపొందాలని కేసీఆర్ భావిస్తున్నారని... ఇందులో భాగంగానే సాగర్ వద్ద హైడ్రామాను సృష్టించారని విమర్శించారు. ఈ ఘర్షణ కేవలం కేసీఆర్, జగన్ ల మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ మాత్రమేనని చెప్పారు. ఇరు రాష్ట్రాల మధ్య నీటి సమస్యను చర్చల ద్వారా సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు.

## ముమ్మడివరం నియోజకవర్గంలో

# దుమ్మురేపిన యువగళం

**తాళ్లరేవు మండలంలో యువనేతకు అపూర్వస్వాగతం**

**నేడు కాకినాడ నగరం, రూరల్‌లో యువగళం పాదయాత్ర**





తాళ్లరేవు (ముమ్మడివరం): యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళంపాదయాత్ర ముమ్మడివరం అసెంబ్లీ నియోజకవర్గంలో వరుసగా మూడో రోజు (గురువారం) దుమ్మురేపింది. ముమ్మిడివరం నియోజకవర్గం సుంకరపాలెం క్యాంప్ సైట్ నుంచి 213వ రోజు యువగళం పాదయాత్ర టీడీపీ-జనసేన కార్యకర్తల కోలాహలం నడుమ హెూరెత్తించింది. యువనేతకు అడుగడుగునా విద్యార్థులు,యువ తీయువకులు, మహిళలు ఘనస్వాగతం పలికారు. తాళ్లరేవులో యువనేతకు లోకేష్‌ను గ్రామప్రజలు కనీవినీ ఎరుగని రీతిలో స్వాగతించారు. దారిపొడవునా వివిధవర్గాల ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను యువనేత ఎదుట ఏకరువు పెట్టారు. మరికొద్దిరోజుల్లో చంద్రబాబు నేతృత్వంలో రాబోయే టీడీపీ- జనసేన ప్రభుత్వం అందరి సమస్యల పరిష్కరిస్తుందని భరోసా ఇస్తూ లోకేష్ ముందుకు సాగారు. ఇసుక నావ కార్మికులు, రైతులు, కార్పెంటర్లు, వివిధవర్గాల ప్రజలు యువనేతను కలిసి సమస్యలు చెప్పుకున్నారు. కోరంగిలో కల్లుగీత కార్మికులతో లోకేష్ ముఖాముఖి సమావేశమై వారి సాధకబాధకాలు విన్నారు. సుంకరపాలెం నుంచి ప్రారంభమైన పాదయాత్ర... లచ్చిపాలెం, బాపనపల్లి, పి.మల్లవరం, తాళ్లరేవు, సీతారాంపురం,కోరంగి, పటవల,మట్లపాలెం, జి.వేమవరం మీదుగా చొల్లంగిపేట విడిది కేంద్రానికి చేరుకుంది. గురు వారం యువనేత లోకేష్ 21.5కి.మీ.ల మేర పాద యాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాద యాత్ర 2926.4కి.మీ.లు పూర్తయింది. 214వ రోజు (శుక్రవారం) యువగళం పాదయాత్ర కాకినాడ సిటీ, రూరల్ నియోజకవర్గాల్లో కొనసాగనుంది. సాయంత్రం 5.40కి కాకినాడ రూరల్ సర్పవరం జంక్షన్‌లో జరిగే బహిరంగసభలో యువనేత లోకేష్ ప్రసంగిస్తారు.

















### పరిశ్రమలను రప్పించి ఉద్యోగాలివ్వడం...

## చేపలకొట్లు పెట్టించినంత ఈజీకాదు జగన్!

ఇది తాళ్లరేవులో ఫిష్ ఆంధ్రపేరుతో ఏర్పాటుచేసిన సర్కారు వారి చేపలు దుకాణం. నిరుద్యోగ యువత ఉపాధికోసం చంద్రబాబునాయుడు హెచ్‌సిఎల్ లాంటి ఐటి కంపెనీలు, కియాలాంటి భారీ పరిశ్రమలను రాష్ట్రానికి రప్పిస్తే, చేతగాని ముఖ్యమంత్రి జగన్ డిగ్రీలు, పోస్టు గ్రాడ్యుయేషన్ చదివిన యువకులతో చేపల దుకాణాలు, మటన్ మార్టులు పెట్టించాడు. నాలుగున్నరేళ్లలో ఒక్క పరిశ్రమ రాకపోగా, జె-ట్యాక్స్ బెడద భరించలేక అమర్ రాజా, జాకీ, లులూ, ఫ్యాక్స్ కాన్ లాంటి పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు పరారయ్యాయి. అభివృద్ధి చేయడమంటే అధికారాన్ని అడ్డుపెట్టుకొని అడ్డంగా దోచుకునేంత ఈజీకాదు జగన్మోహన్‌రెడ్డీ!!



# బీసీలకు ఎవరేం చేశారో బహిరంగచర్చకు సిద్ధమా?

## బస్సు యాత్ర బ్యాచ్‌కి నారా లోకేష్ సవాల్ ◆ కల్లుగీత కార్మికులకు మద్యం షాపుల్లో రిజర్వేషన్

## 50 ఏళ్లు దాటిన గీత కార్మికులకు పెన్షన్ ఇస్తాం ◆ శెట్టిబలిజలతో ముఖాముఖిలో యువనేత లోకేష్



తాళ్లరేవు (ముమ్మిడివరం): వైసీపీ బస్సు యాత్ర తుస్సుమంది... బీసీల కు ఎవరి హయాంలో న్యాయం జరిగిందో చర్చకు నేను సిద్ధం... బస్సు యాత్ర చేసే బ్యాచ్ సిద్ధమా అని టీడీపీ యువనేత నారా లోకేష్ సవాల్ విసిరారు. ముమ్మిడివరం నియోజకవర్గం తాళ్లరేవు మండలం కోరంగిలో శెట్టిబలిజ సామాజికవర్గీయులతో యువనేత లోకేష్ ముఖాముఖి సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... టీడీపీ - జనసేన ప్రభుత్వం వచ్చిన వెంటనే తిరిగి ఆదరణ పథకం అమలు చేస్తాం. 90 శాతం సబ్సిడీతో పనిముట్లు అందిస్తాం. ఆదరణ పథకం 2 లో మీరు కట్టిన డబ్బు ని వడ్డీతో సహా ఇస్తాం. 50 ఏళ్లు దాటిన కల్లు గీత కార్మికులకు పెన్షన్ ఇస్తాం. కల్లు గీత కార్మికులకు చంద్రన్న బీమా అమలు చేస్తాం. నీరా కేఫ్ ల ఏర్పాటు కి సహకారం తో పాటు, చెట్ల పెంపకం కోసం ప్రభుత్వ ప్రోత్సాహం అందిస్తాం. విదేశీ విద్య ప్రారంభించి బీసీ విద్యార్థులు పై చదువులకి సాయం అందిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

### ఉపాధి హామీతో అనుసంధానిస్తాం

బీసీలకు నిజమైన స్వాతంత్ర్యం ఇచ్చింది అన్న ఎన్టీఆర్. శెట్టిబలిజల కోసం ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటుచేసి, వారి సంక్షేమం కోసం రూ.105 కోట్లు ఖర్చు చేసింది టీడీపీ. కల్లుగీత కార్మికులకు ఆదరణ పథకం ద్వారా పనిముట్లు అందజేశాం, మోపెడ్ లు, చెట్లు ఎక్కే యంత్రాలు కూడా అందించాం.

శెట్టిబలిజలకు ఆత్మగౌరవం ఎక్కువ. కష్టాన్ని నమ్ముకున్న వాళ్లు శెట్టిబలిజలు. ఎవరి నుండి సహాయం కోసం ఎదురుచూడకుండా సొంత కాళ్ల పై నిలబడే వారు. ఉన్న దానిలో సాయం చేస్తారు. కొబ్బరి రైతులు, దింపు కార్మికులతో త్వరలోనే సమావేశం ఏర్పాటుచేసి సమస్యల పరిష్కారం కోసం భరోసా ఇస్తాను. ఉపాధి హామీ పథకం అనుసంధానం చేసి తాటి చెట్ల పెంపకం కోసం సహకారం అందిస్తామని లోకేష్ చెప్పారు.

### మద్యం షాపుల్లో 20శాతం కేటాయిస్తాం!

టీడీపీ - జనసేన ప్రభుత్వ వచ్చాక శెట్టిబలిజ సోదరులను రాజకీయంగా మరింత గా ప్రోత్సహిస్తాం. సంపద సృష్టించి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తాం. దామాషా ప్రకారం నిధులు కేటాయించి స్వయం ఉపాధి కోసం రుణాలు అందిస్తాం. మద్యం షాపుల్లో 20 శాతం కల్లుగీత కార్మికులకు కేటాయిస్తాం. జగన్ పాలనలో చెట్ల పై నుండి పడిపోయి చనిపోయిన కల్లు గీత కార్మికుల కుటుంబాలకు టీడీపీ - జనసేన ప్రభుత్వ వచ్చిన వెంటనే సాయం అందిస్తాం.

ఎయిడెడ్ కళాశాలలను జగన్ నాశనం చేశాడు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ కళాశాలను బలోపేతం చేస్తాం. టీడీపీ - జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్ ప్రభుత్వ పోస్టులు అన్ని భర్తీ చేస్తాం. ప్రతి ఏడాది నోటిఫికేషన్ ఇస్తాం. ఫీజు రీయింబర్స్మెంట్ నేరుగా కాలేజీలకు చెల్లిస్తామని లోకేష్ తెలిపారు.

### జే-బ్రాండ్లతో గీత కార్మికుల పొట్టగొట్టిన జగన్

జగన్ జే బ్రాండ్స్ అమ్ముకోవడానికి కల్లుగీత కార్మికుల పొట్ట కొట్టాడు. గీత కార్మికులపై ఎక్సైజ్ అధికారుల దాడులు పెరిగాయి. కల్లు గీత కార్మికులు చెట్ల మీద నుండి పడి చనిపోతే కనీసం వైసీపీ ప్రభుత్వం బీమా కూడా అందించడం లేదు. కల్లుగీత పాలసీ ప్రకటించింది టీడీపీ. కల్లు గీతని ప్రోత్సహించింది టీడీపీ. టీడీపీ హయాంలో మీకు ఎటువంటి వేధింపు లు లేకుండా చేశాం.తాటిచెట్ల పెంపకం దగ్గర నుండి కల్లు అమ్మకం వరకూ ఎటువంటి ఇబ్బందీ లేకుండా ప్రోత్సహించింది టీడీపీ అని లోకేష్ అన్నారు.

### బీసీలకు పదవులు దూరం చేసిన జగన్

బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషను ఇచ్చింది టీడీపీ. జగన్ బీసీల వెన్ను విరిచాడు. నిధులు, విధులు లేని కార్పొరేషన్లు ఏర్పాటు చేసాడు. బీసీ మంత్రి పేషీ లో పనిచేసే వారికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి వైసీపీ పాలనలో ఉంది. జగన్ బీసీ లకి 10 శాతం రిజర్వేషన్లు కట్ చేసి 16 వేల మంది బీసీలను పదవులకి దూరం చేసాడు. 26 వేల మంది బీసీ ల పై అక్రమ కేసులు పెట్టారు. బాపట్ల జిల్లాలో బీసీ బాలుడు అమర్నాథ్ గౌడ్ ని కిరాతకంగా చంపేశారు. టీడీపీ - జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీల రక్షణ కోసం ప్రత్యేక బీసీ రక్షణ చట్టం తీసుకొస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

### అడ్డగోలు హామీలు ఇవ్వను

జగన్ అప్పు చేసి బటన్ నొక్కుతున్నాడు. రూ. 12 లక్షల కోట్లు అప్పు చేసాడు. ఇప్పుడు బటన్ నొక్కినా డబ్బులు పడని పరిస్థితి వచ్చింది. జగన్ దిగిపోయే సమయానికి ప్రతి ఏడాది చెల్లించాల్సిన వడ్డీ నే లక్ష కోట్లు అవుతుంది. అమ్మ ఒడి, ఇతర సంక్షేమ కార్యక్రమాలకు అయ్యే ఖర్చు బీసీ ల సంక్షేమం ఖాతా లో రాస్తున్నాడు. మద్యపాన నిషేదం హామీ ఇచ్చి మాట తప్పింది జగన్. జగన్ లా పరదాలు కట్టుకొని తిరగాలి అని నాకు లేదు. అమలు చెయ్యలేని అడ్డగోలు హామీలు నేను ఇవ్వనని లోకేష్ స్పష్టం చేశారు.

### శెట్టిబలిజ ప్రతినిధులు మాట్లాడుతూ...

కొబ్బరి వలుపు కార్మికులకు వైసీపీ ప్రభుత్వం ఎటువంటి సాయం అందించడం లేదు. మీ ప్రభుత్వం వచ్చిన తరువాత మాకు సహాయం అందించాలి. టీడీపీ హయాంలో ఆదరణ పథకం ద్వారా పనిముట్లు అందాయి. వైసీపీ పరిపాలన వచ్చిన తరువాత మాకు ఎటువంటి సాయం అందడం లేదు. శెట్టిబలజ విద్యార్థులు పై చదువులు చదవడం కోసం ఉపయోగపడిన విదేశీ విద్య పథకాన్ని జగన్ రద్దు చేశాడు. మీ ప్రభుత్వం వచ్చిన వెంటనే తిరిగి ప్రారంభించాలి. జగన్మోహన్ రెడ్డి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వైసీపీ వాళ్లకి ఉద్యోగాలు ఇచ్చుకున్నారు. కానీ మాకు ఒక్క రూపాయి కూడా రుణం ఇవ్వలేదు. చెట్ల మీద నుండి పడిపోయి చనిపోయిన వారికి రూపాయి సాయం జగన్ ప్రభుత్వం అందించలేదు. కల్లు గీత కార్మికులను వైసీపీ ప్రభుత్వం వేధిస్తోంది. పీడీ యాక్ట్ కేసులు పెట్టి జైలుకి పంపుతున్నారు.











# శిథిలావస్థకు చేరిన వంతెన: లచ్చిపాలెం గ్రామస్తులు

ముమ్మిడివరం నియోజకవర్గం లచ్చిపాలెం గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామానికి సమీపంలోని ఇంజరం ప్రధాన రహదారిపై ఉన్న వంతెన శిథిలావస్థకు చేరింది. ఈ రోడ్డుకు స్థానిక ఎమ్మెల్యే నాలుగున్నరేళ్ల క్రితం శంకుస్థాపన చేసి నేటికీ పనులు ప్రారంభించలేదు. అధికారులతో చెబితే వంతెనకు దిగువన నీరు వెళ్లేందుకు తూరలు ఏర్పాటు వేశారు. తూరల్లో చెత్త పేరుకుపోవడం వల్ల నీరు సరిగా రాక నీటి ఎద్దడి ఏర్పడుతోంది. దీనివల్ల పంటలకు సకాలంలో నీరు అందక పంటలు ఎండిపోతున్నాయి. 13గ్రామాలు నీటి సమస్యను ఎదుర్కొంటున్నాయి. మీరు అధికారంలోకి వచ్చాక నూతన వంతెన, శాశ్వత ప్రాతిపదికన తూరలు నిర్మాణం చేపట్టి సాగునీరు, రాకపోకల సమస్యలను పరిష్కరించాలి.

### కొత్త వంతెన నిర్మిస్తాం

జగన్ అండ్ కోకు అడ్డగోలు దోపిడీపై ఉన్న శ్రద్ధ ప్రజాసమస్యలపై లేదు. టీడీపీ హయాంలో నిర్మించిన ఎత్తిపోతల పథకాలకు విద్యుత్ బిల్లులు చెల్లించలేక మూలనబెట్టారు. కనీసం కాలువల పూడిక కూడా తీయలేని దివాళాకోరు ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డిది. టీడీపీ అధికారంలోకి వచ్చాక ఇంజరం వంతెన నిర్మాణంతోపాటు శాశ్వత ప్రాతిపదికన తూరలు ఏర్పాటుచేస్తాం.





# గుంతలమయమైన రహదారితో ఇబ్బందులు: బాపనపల్లి గ్రామస్తులు

తాళ్లరేవు మండలం చినబాపనపల్లి, పెదబాపనపల్లి మీదుగా పల్లిపాలెం టు కాజులూరు వెళ్లే రోడ్డు 3 కిలోమీటర్ల మేర పాడైపోయి గుంతలమయమైంది. ఈ రోడ్డుపై విద్యార్థులు స్కూలుకు వెళ్లడం చాలా కష్టంగా మారింది. రైతులు పంటలను రవాణా చేయడం కష్టతరంగా మారింది. రాత్రిపూట ప్రయాణం చేసేవారు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు. చిన బాపనల్లి, పెద బాపనపల్లి గ్రామాల్లో టీడీపీ హయాంలో రూ.2 కోట్లతో సీసీరోడ్లు నిర్మించారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక ప్రధాన రహదారి పాడైపోతే పట్టించుకునేవారు లేరు. గత ప్రభుత్వంలో మా గ్రామానికి మంజూరైన ఇళ్లకు బిల్లులు ఇవ్వకపోవడంతో ఇళ్లు బేస్మెంట్ స్థాయిలోనే నిలిచిపోయాయి. మీరు అధికారంలోకి వచ్చాక మా గ్రామ సమస్యలను పరిష్కరించాలి.

### పాడైపోయిన రహదారులను పునర్ నిర్మిస్తాం

జగన్మోహన్ రెడ్డి దివాలాకోరు పాలనలో రోడ్లపై తట్టమట్టి పోసే నాథుడే కరువయ్యారు. కాంట్రాక్టర్లకు దాదాపు రూ.2లక్షల కోట్లు బకాయిలు పెట్టడంతో టెండర్లు పిలచినా ఎవరూ ముందుకు రావడం లేదు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా రోడ్లన్నీ గోతులమయంగా మారి గుంతల్లో రోడ్లు వెదుక్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. గత ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో 25వేల కిలోమీటర్ల సీసీరోడ్లు నిర్మించాం. టీడీపీ అధికారంలోకి వచ్చాక పాడైపోయిన రహదారులను పునర్ నిర్మిస్తాం. వైసీపీ కక్షపూరితంగా నిలిపేసిన బిల్లులన్నీ విడుదల చేసి ఇళ్ల నిర్మాణం పూర్తిచేస్తాం.





# చదువుకున్న యువతకు ఉద్యోగాలు లేవు: తాళ్లరేవు నిరుద్యోగులు

తాళ్లరేవు వినాయకుడి గుడి వద్ద నిరుద్యోగ యువకులు లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో ఆక్వా కంపెనీలు ఉన్నాయి. రిలయన్స్ ఇండస్ట్రీ, జీఎస్పీసీ, ఓఎన్జీసీ కంపెనీలు మా గ్రామానికి కూతవేటు దూరంలో ఉన్నాయి. అయినప్పటికీ మా గ్రామంలో చదువుకున్న యువతకు ఉద్యోగాలు రాక ఇబ్బందులు పడుతున్నారు. డిగ్రీ, పీజీలు చదువుకుని నేడు కొరియర్, డెలివరీ బాయ్స్ గా పనిచేయాల్సిన దుస్థితి నెలకొంది. గ్రామంలో వైసీపీ పాలనలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేయలేదు. రిలయన్స్ ఇండస్ట్రీ వారు మా గ్రామం నుండి గుజరాత్ రాష్ట్రానికి భూగర్భంలో పైపులైనులు వేశారు. మీరు అధికారంలోకి వచ్చాక మా సమస్యలను పరిష్కరించాలి.

### ఉద్యోగాలిచ్చేలా చర్యలు తీసుకుంటాం

ముఖ్యమంత్రి జగన్ కు కమీషన్లపై ఉన్న శ్రద్ధ పరిశ్రమలు, ఉద్యోగాల కల్పనపై లేదు. చంద్రబాబు తెచ్చిన కంపెనీలను జే ట్యాక్స్ కోసం వేధించి తరిమేశాడు. జె-గ్యాంగ్ పుణ్యమా అని లక్షలాది ఉద్యోగాలు కల్పించే ఫ్యాక్స్ కాన్, లులూ, అమర్ రాజా, జాకీ వంటి పరిశ్రమలు రాష్ట్రాన్ని వదిలి పరారయ్యాయి. టీడీపీ హయాంలో పరిశ్రమల ద్వారా యువతకు 6లక్షల ఉద్యోగాలు కల్పించిన వైసిపి ప్రభుత్వమే అసెంబ్లీ సాక్షిగా అంగీకరించింది. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాళ్లరేవులోని నిరుద్యోగ యువకులకు స్థానిక కంపెనీలతో మాట్లాడి ఉద్యోగాలిచ్చేలా చర్యలు తీసుకుంటాం. యువకులు ఉద్యోగాలు వచ్చేవరకు యువగళం నిధి కింద నెలకు రూ.3వేలు భృతి కల్పిస్తాం. చంద్రబాబు సారథ్యంలో రాబోయే 5ఏళ్లలో రాష్ట్రవ్యాప్తంగా పరిశ్రమల ఏర్పాటుతో 20లక్షల ఉద్యోగాలిస్తాం. ప్రతిఏటా జాబ్ నోటిఫికేషన్ ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీచేస్తాం.









# దందాలతో మా పొట్టగొడుతున్నారు: ఇసుక నావ కార్మికులు

తాళ్లరేవు సెంటర్ లో మండలం ఇసుక నావ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. వృద్ధ గౌతమి పాయను ఆనుకుని పిట్టల్లంక, అరటికాయ లంక, నీలపల్లి, తాళ్లరేవు, కోరంగి గ్రామాల్లో ఇసుక ర్యాంపులున్నాయి. ఈ ర్యాంపుల్లో సుమారు 200 నావలు ఉన్నాయి. ఒక్కో నావపై 8 కుటుంబాలు ఆధారపడి ఉన్నాయి, రవాణా రంగం నుంచి కూడా మరికొందరు జీవనోపాధి పొందుతున్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మా బతుకులు ఛిన్నాభిన్నం అయ్యాయి. ర్యాంపుల్లో అధికారపార్టీ నాయకులు దందాలు చేస్తూ మా పొట్టగొడుతున్నారు. ఇసుక నావ కార్మికులకు 50 ఏళ్లకు పెన్షన్ సదుపాయం కల్పించాలి. భవన నిర్మాణ కార్మికులకు బీమా సదుపాయం లేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. మీరు అధికారంలోకి వచ్చాక నావ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి.

### నావ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులను ఆదుకుంటాం

రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ఇసుకాసురుడిగా మారిపోయి అడ్డగోలుగా దోచుకుంటున్నారు. అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్లలో తన బినామీల ద్వారా ఇసుకపై రూ.40వేల కోట్లు కొట్టేశారు. వైసిపి ఇసుక మాఫియాల కారణంగా సామాన్యులు ఇళ్లు కట్టుకునేందుకు ఇసుక దొరికే పరిస్థితి రాష్ట్రంలో లేదు. ఇసుక నావ కార్మికుల కష్టార్జితాన్ని కూడా వైసిపి దొంగలు దోచుకోవడం దుర్మార్గం. ఇసుక అందుబాటులో లేకుండా చేయడంతో 40లక్షలమంది భవన నిర్మాణ కార్మికులు రోడ్డునపడ్డారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులను కూడా జగన్ ప్రభుత్వం దొంగిలించింది. టీడీపీ అధికారంలోకి వచ్చాక నావ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులను ఆదుకుంటాం. ఇసుక మాఫియాలపై ఉక్కుపాదం మోపి, మెరుగైన ఇసుక పాలసీతో సామాన్యులకు ఇసుకను అందుబాటులో ఉంచుతాం, భవన నిర్మాణ రంగానికి గత వైభవం తెస్తాం.







## పైప్‌లైన్ నిర్మాణ సమయంలో ఇచ్చిన హామీలు విస్మరించారు: పి.మల్లవరం గ్రామస్తులు

తాళ్లరేవు మండలం పి.మల్లవరం గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో 2011లో జీఎస్పీసి కంపెనీవారు గ్యాస్ పైప్ లైన్ నిర్మించారు. పైప్ లైన్ నిర్మాణ సమయంలో మా గ్రామానికి అనేక హామీలు ఇచ్చారు. ఈ కంపెనీని ప్రస్తుతం ఓఎన్జీసీ వారు నడుపుతున్నారు. పైప్ లైన్ నిర్మాణ సమయంలో మా గ్రామానికి ఇచ్చిన ఏ హామీని సదరు కంపెనీ అమలు చేయలేదు. మీరు అధికారంలోకి వచ్చాక మా సమ స్యలు పరిష్కరించాలి. ఓఎన్జీసీలో స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలి. సీఎస్ ఆర్ నిధులను పంచాయతీ పరిధిలో ఖర్చు చేయాలి. పదో తరగతి పాసైన విద్యా ర్థులను ఓఎన్జీసీ ఆధ్వర్యంలో చదివించేలా చర్యలు తీసుకోవాలి. గ్రామంలో విద్యార్థుల కోసం గ్రంధాలయం, గ్రామంలో 50పడకల ఆసుపత్రిని నిర్మిం చి వైద్య సిబ్బందిని పెంచి అంబులెన్సు ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ ఇళ్లు కట్టు కునే వారికి ఓఎన్జీసీ వారు రూ.50వేలు ఆర్థికసాయం చేసేలా చర్యలు తీసుకోవాలి.

**హామీల అమలుకు చర్యలు తీసుకుంటాం**

దేశాభివృద్ధికి ఉపకరించే ప్రధాన ప్రాజెక్టుల నిర్మాణానికి సహకరించిన గ్రామీణ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయాల్సిన బాధ్యత ఆయా సంస్థలపై ఉంది. 2011లో ఇచ్చిన హామీలను ఇప్పటివరకు అమలు చేయకపోవడం అన్యాయం. టీడీపీ అధికారంలోకి వచ్చాక ఓఎన్జిసితో చర్చించి హామీల అమలుకు చర్యలు తీసుకుంటాం. గ్రామంలో ఆసుపత్రి నిర్మాణం, వైద్య సిబ్బంది ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం.

## పెరిగిన ధరలతో బతుకు భారంగా మారింది: కార్పెంటర్లు

తాళ్లరేవు సీతారాంపురంలో వడ్రంగి మేస్త్రి సంఘం ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా పూర్వీకుల నుండి వడ్రంగి వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాం. పెరిగిన ధరల దృష్ట్యా మా బతుకు భారంగా మారింది. మారుతున్న కాలానికి అనుగుణంగా మాకు ఆధునాతన యంత్రాలు ఉచితంగా అందించాలి. మా పిల్లలకు కార్పొరేట్ స్కూళ్లలో రాయితీతో కూడిన విద్య అందించాలి. పాక్షిక వైకల్యానికి రూ.5లక్షలు, ప్రమాద బీమా రూ.15లక్షలు కల్పించేలా చర్యలు తీసుకోవాలి. 45ఏళ్లకు పైబడిన వారికి పెన్షన్ సదుపాయం కల్పించాలి. మా ఉత్పత్తులను ఈ-కామర్స్ వెబ్ సైట్లలో అమ్ముకునేలా చర్యలు తీసుకోవాలి. వడ్రంగి యంత్రాలు వాడేవారికి విద్యుత్ సబ్సిడీలు అందించాలి. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రంగ సంస్థల్లో అవసరమైన వస్తువులను మావద్ద తీసుకునేలా చర్యలు తీసుకోవాలి. మా సమస్యలను ప్రభుత్వం దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదు. మీరు అధికారంలోకి వచ్చాక మా సమస్యలను పరిష్కరించాలి.

**సబ్సిడీపై ఆధునాతన పనిముట్లు ఇస్తాం**

జగన్మోహన్ రెడ్డి విధ్వంసక పాలనలో అన్నిరకాల చేతివృత్తుల వారు తీవ్రంగా దెబ్బతిన్నారు. కుర్చీల్లేని కార్పొరేషన్లు ఏర్పాటుచేసి, బీసీ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేశారు. టీడీపీ ప్రభుత్వం హయాంలో ఆదరణ పథకం కింద రూ.964 కోట్లతో 90 శాతం సబ్సిడీపై పరికరాలు అందించాం. మళ్లీ అధికారంలోకి వచ్చాక ఆదరణ పథకం ద్వారా ఆధునాతన పనిముట్లను సబ్సిడీపై అందిస్తాం. కార్పెంటర్లకు చంద్రన్న బీమా పథకాన్ని అమలు చేసి ఆదుకుంటాం. వడ్రంగి ఉత్పత్తులకు మార్కెట్ కల్పించే వేదికను ఏర్పాటు చేస్తాం. ప్రభుత్వానికి అవసరమైన కలప వస్తువులను వడ్రంగి సంఘాల ద్వారా కొనుగోలు చేసే అంశాన్ని పరిశీలిస్తాం.

# మద్దతు ధర లేక ఇబ్బందులు: పేటవల గ్రామ రైతులు

ముమ్మిడివరం నియోజకవర్గం పటవల గ్రామ రైతులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. గత నాలుగున్నరేళ్లుగా వ్యవసాయ పంటలకు మద్దతు ధర లభించడం లేదు. పురుగుమందులు, ఎరువుల ధరలు పెంచడం వల్ల నష్టాల్లో కూరుకుపోయాం. యంత్రాలతో వ్యవసాయం చేయడం వల్ల డీజిల్ రేట్ల పెరుగుదలతో ఆర్థికంగా ఇబ్బందిపడుతున్నాం. మీరు అధికారంలోకి వచ్చాక డీజిల్ పై సెస్ తగ్గించి ధరలు తగ్గించాలి. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, యంత్ర పరికరాలు సబ్సిడీపై ఇవ్వాలి. వ్యవసాయానికి ఉపాధిహామీ పథకాన్ని అమలు చేయాలి. ఆక్వా రైతులకు ట్రాన్స్ ఫార్మర్ల ధర తగ్గించి చేయూతనివ్వాలి. రైతుమిత్ర గ్రూపులకు లోన్లు, సబ్సిడీలు కొనసాగించాలి. బ్యాంకుల ద్వారా వ్యవసాయ పెట్టబడులకు లోన్లు ఇవ్వాలి. వ్యవసాయంలో నష్టాలు భర్తీ చేసేందుకు బీమా సదుపాయం కల్పించాలి.

**రైతులను అన్ని విధాలా ఆదుకుంటాం**

రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి చేతగాని పాలన కారణంగా వ్యవసాయ రంగం నష్టాల్లో కూరుకుపోయింది. రైతుల ఆత్మహత్యల్లో దేశంలో ఏపీ 3వ స్థానం, కౌలురైతుల ఆత్మహత్యల్లో 2వ స్థానంలో ఉంది. రైతులకు ఇన్ పుట్ సబ్సిడీలు, పంటల బీమా పథకాలను నిర్వీర్యం చేశాడు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, డీజిల్, విద్యుత్ ఛార్జీలు పెంచి అన్నదాతల ను ఇబ్బందుల్లోకి నెట్టారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక రైతులను అన్ని విధాలా ఆదుకుంటాం. అన్నదాత పథకం కింద ప్రతి రైతుకు ఏటా రూ.20వేల ఆర్థిక సాయం అందిస్తాం. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తాం. రైతుమిత్రల గ్రూపులను ప్రోత్సహిస్తాం, లోన్లు మంజూరుచేస్తాం.

**రిజర్వాయర్‌లో పూడిక తీయాలి: జి.వేమవరం గ్రామస్తులు**

ముమ్మడివరం నియోజకవర్గం తాళ్లరేవు మండలం జి.వేమవరం గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. 1998లో టీడీపీ ప్రభుత్వం మా ప్రాంతంలో ఆర్.డబ్ల్యూ.ఎస్ వాటర్ స్కీమ్ ద్వారా రిజర్వాయర్ నిర్మించింది. దీనినుండి మా గ్రామంతో పాటు పటవల, చొల్లంగి, చొల్లంగిపేట, కరప, గొర్రిపూడి గ్రామాలకు మంచినీరు అందుతోంది. ప్రస్తుతం ఈ రిజర్వాయర్ లో పూడిక చేసి నీరు ఫిల్టర్ అవ్వడం లేదు. రిజర్వాయర్ పూడిక తీసి నీటిని ఫిల్టర్ చేసి స్వచ్ఛమైన తాగునీరు అందించాలి. జి.వేమవరం నుండి గొర్రిపూడి వెళ్లే ఆర్.అండ్ బి రోడ్డు పాడైపోయింది..కొత్త రోడ్డు వేయాలి. గొర్రిపూడి నుండి వచ్చే పంటకాలువ పూర్తిగా శిథిలావస్థకు చేరింది. పంటకాలువ పనులు పూర్తిచేసి రైతులను ఆదుకోవాలి.

**పూడిక తీయించి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందిస్తాం**

గోదావరి చెంతనే ఉన్న ప్రజలకు తాగు, సాగునీరు అందించలేదని దివాలాకోరు ప్రభుత్వం రాజ్యమేలుతోంది. మంచినీటి రిజర్వాయర్లో పూడిక తీయలేని స్థితిలో ప్రభుత్వం ఉండటం దురదృష్టకరం. టీడీపీ అధికారంలోకి వచ్చాక జి వేమవరంలోని ఆర్.డబ్ల్యూ.ఎస్ రిజర్వాయర్ పూడిక తీయించి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందిస్తాం. పాడైపోయిన రోడ్ల స్థానంలో కొత్తరోడ్లు నిర్మిస్తాం. శిథిలావస్థకు చేరిన గొర్రిపూడి పంటకాలువకు మరమ్మతులు చేయిస్తాం.



# జగన్ పచ్చి దళిత ద్రోహి

**జగన్ పాలనలో దళితులపై జరిగిన దారుణాలు, హత్యలు, వేధింపులు, తప్పుడుకేసులే ఇందుకు నిదర్శనం**

**విజయవాడలో దళిత శంఖారావ సభలో వక్తల మండిపాటు**



విజయవాడ (చైతన్యరథం): జగన్ పాలనలో దళితుల పరిస్థితి దయనీయంగా తయారైందని వర్ల రామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. మునుపెన్నడూ లేనివిధంగా రాష్ట్రంలో దళితులపై దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోయాయని, తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత సంక్షేమ పథకాలను జగన్ నిర్వీర్యం చేస్తున్నాడని రామయ్య మండిపడ్డారు. తెలుగుదేశంపార్టీ ఎస్సీ సెల్ ఎన్టీఆర్ జిల్లా కమిటీ జిల్లా అధ్యక్షుడు సొంగ సంజయ్ వర్మ ఆధ్వర్యంలో గురువారం విజయవాడలో దళిత శంఖారావ సభ లారీ ఓనర్స్ అసోసియేషన్ హాల్ నందు నిర్వహించారు. ఈ దళిత శంఖారావ సభకి ముఖ్య అతిథులుగా ఎస్సీసెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్ల రామయ్య మాట్లాడుతూ... జగన్ పచ్చి దళిత ద్రోహి అని, దళితులపై జగన్ ధమనకాండను దళిత వాడల్లోకి తీసుకువెళ్తామన్నారు. దళితుల ఓట్లతో గద్దె నెక్కిన జగన్.. నేడు దళితులపై విషం చిమ్ముతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులకు వర్తించే 29 సంక్షేమ పథకాలను రద్దు చేసిన జగన్ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో దళితులంతా కలిసి రాజకీయ సమాధి కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. దళితుల జీవితాలను రాష్ట్రంలో చిన్నాభిన్నం చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని పతనానికి వైసిపి అంతానికి కంకణబద్ధులు కావాలని వర్ల రామయ్య పిలుపునిచ్చారు.

**దళితుల రక్తం తాగుతున్న జగన్ రెడ్డి : ఎమ్.ఎస్ రాజు**

దళితులను నట్టేట ముంచి... దళితుల రక్తం తాగుతున్న జగన్ రెడ్డికి ఒక్క క్షణం కూడా ఈ రాష్ట్రంలో పరిపాలించే అర్హత లేదని రాష్ట్ర ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్.ఎస్ రాజు మండిపడ్డారు. దళితులపై దాడులు చేస్తూ... దళిత మహిళలపై అత్యాచారాలకు పాల్పడుతూ ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్న దళిత సోదరుల సైతం కుల వివక్షతకు గురిచేసిన ఏకైక ప్రభుత్వం ఈ వైసిపి ప్రభుత్వం అని అన్నారు. దళిత మంత్రులు ఎంతమంది ఉన్నా దళితులపై దాడులు చేస్తున్నప్పుడు దళితుల పథకాలను రద్దు చేస్తున్నప్పుడు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. దళితుల్ని మోసం చేస్తున్న వారంతా చరిత్రలో దళిత ద్రోహులుగా మిగిలిపోతారని అన్నారు. దళితులు తనకు బంధువులు అని చెప్పే జగన్మోహన్ రెడ్డి పెద్ద దళితవ్యతిరేకి అని, ఈ విషయం ఆయన ప్రభుత్వంలోని ఐదుగురు దళిత మంత్రులు, 28మంది దళిత శాసనసభ్యులు, వైసీపీ దళిత విభాగాల నేతలు అర్థం చేసుకోవాలన్నారు. దళితుల్ని తనపాదాల కిందవేసి తొక్కేయాలన్న ఆలోచనలు మస్తిష్కంలో నింపుకున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని ఎమ్.ఎస్ రాజు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జి సావల దేవదాస్, కృష్ణా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆదినారాయణ, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసరి జయరాజ్, రెల్లి సంఘం రాష్ట్ర నాయకులు తుపాకుల రమణమ్మ, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు కొట్టేటి హనుమంతరావు, బోదాల నంద కుమారి, రాష్ట్ర అంగన్వాడీ నాయకురాలు ప్రవీణ, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు జ్యోతి బస్సు, ఆలూరి రాజేష్, మురళి, రామారావు తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చైతన్యరథం







స్కిల్
కేసులో అక్రమ అరెస్ట్, రిమాండ్
తరువాత తొలిసారి తిరుమల స్వామివారి
దర్శనానికి వచ్చిన టీడీపీ అధినేత చంద్రబాబుకు
గురువారం రేణిగుంట విమానాశ్రయంలో ఘనస్వాగతం
లభించింది. విమానాశ్రయం నుంచి తిరుమల మార్గంలో
దారిపొడవునా పార్టీ నేతలు, శ్రేణులు అధినేతకు నీరాజనాలు
పలికారు. గజమాలలతో ఎదురేగి స్వాగతం పలికారు.
తిరుమలలోనూ చంద్రబాబును చూసేందుకు, కరచాలనం
చేసేందుకు సాధారణ భక్తులు పలువురు ఉత్సాహంతో
పోటీపడ్డారు. తిరుమల చేరుకున్న అనంతరం
చంద్రబాబు సతీసమేతంగా
శ్రీ వరాహ స్వామివారిని
దర్శించుకున్నారు.













# నేడు టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం

**నాలుగో తేదీ నుండి శీతాకాల సమావేశాలు**

**పార్లమెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చ**

అమరావతి,చైతన్యరథం: టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం శుక్రవారం(ఈరోజు) ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో మధ్యాహ్నం మూడున్నర గంటలకు జరుగుతుంది. పార్టీ అధినేత చంద్రబాబు తోపాటు టీడీపీ ఎంపీలు గల్లా జయదేవ్, కె.రామ్మోహన్‌నాయుడు, కేశినేని నాని, కనకమేడల రవీంద్రకుమార్ పాల్గొంటారు. డిసెంబర్ నాలుగో తేదీ నుండి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం కాబోతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం డిసెంబర్ రెండో తేదీన అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పార్లమెంట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై, పార్లమెంట్‌లో ప్రధానంగా ఏపి అంశాలపై చర్చించాలనే అంశాలపై చంద్రబాబు ఎంపీలకు దిశానిర్దేశం చేయనున్నారు. ఈ సమాశంలో ముఖ్యంగా పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబునాయుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్‌పై పెట్టిన తప్పుడు కేసులపై ప్రధానంగా చర్చించనున్నారు. అదేవిధంగా శీతాకాల సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ఇండియన్ పీనల్ కోడ్ స్థానంలో ప్రవేశపెట్టనున్న మూడు బిల్లులు, ఎలక్షన్ కమిషనర్ల నియామకంపై కూడా చర్చించనున్నారు. అదేవిధంగా ఈ సమావేశాల్లో పేదరికం, కాలుష్యం, మహిళా భద్రత, నిరుద్యోగం, వ్యవసాయరంగ సమస్యలు, ఎపి పున:ర్విభజన చట్టం అమలు, పోలవరం, రైల్వేజోన్, వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను నిలుపుదల చేయడం లాంటి అంశాలను పార్లమెంట్‌లో ఎలా చర్చకు తీసుకురావాలనే అంశాలంపై పార్లమెంటరీ పార్టీ సమావేశంలో చర్చించనున్నారు. అలాగే ఎన్‌ఆర్‌ఇజిఎస్, ప్రధాన మంత్రి కిసాన్ సన్మాన్ నిధి, అయుష్మాన్‌భారత్, పిఎం అంత్యోదయ యోజన, పిఎం అవాస్ యోజన లాంటి పథకాలను రాష్ట్రాల్లో అమలు జరుగుతున్న తీరుపైన, ధరల పెరుగుదల పైన, ద్రవ్యోల్బణంపైన కూడా ఈ సమావేశంలో చర్చించనున్నారు.

## టూకీగా..!

### ప్రపంచ వాతావరణ సదస్సు కోసం దుబాయ్ పయనమైన ప్రధాని మోదీ

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యూఏఈ)లో డిసెంబరు 1న ప్రపంచ వాతావరణ సదస్సు జరగనుంది. 28వ కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్ (సీఓపీ) సదస్సులో భాగంగా జరుగుతున్న ఈ వాతావరణ కార్యాచరణ సమావేశానికి హాజరయ్యేందుకు ప్రధాని నరేంద్ర మోదీ దుబాయ్ పయనమయ్యారు. ఈ సదస్సుకు రావాలంటూ ప్రధాని మోదీని యూఏఈ అధ్యక్షుడు షేక్ మహ్మద్ బిన్ జయేద్ అల్ నహ్యాన్ ఆహ్వానించారు. దీనిపై మోదీ స్పందిస్తూ, యూఏఈ అధ్యక్షతన ఈ సదస్సు జరుగుతుండడం సంతోషదాయకమని తెలిపారు. వాతావరణ పరిరక్షణ అంశంలో భారత్ కు యూఏఈ ముఖ్యమైన భాగస్వామిగా ఉందని పేర్కొన్నారు. ఇటీవల నిర్వహించిన జీ20 సమావేశాల్లోనూ వాతావరణ కార్యాచరణకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చామని మోదీ వివరించారు.

### టీ20 వరల్డ్ కప్‌లో 20వ జట్టు ఉగాండా

**వచ్చే ఏడాది వెస్టిండీస్, అమెరికా దేశాల్లో టీ20 వరల్డ్ కప్**

**ఏకంగా 20 జట్లతో మెగా టోర్నీ**

వచ్చే ఏడాది జరిగే టీ20 వరల్డ్ కప్‌కు అమెరికా, వెస్టిండీస్ దీవులు ఆతిథ్యమిస్తున్నాయి. ఈసారి టోర్నీలో మునుపెన్నడూ లేనంతగా 20జట్లు బరిలో దిగుతున్నాయి. ఐసీసీ కొన్ని చిన్న జట్లకు కూడా ఈ మెగా ఈవెంట్ లో ఆడే అవకాశం కల్పించింది. ఈ జట్లకు క్వాలిఫయింగ్ పోటీలు నిర్వహించి, మెరుగైన జట్లకు బెర్తులు ఖరారు చేసింది.

ఈ కోవలో ఇప్పటికే ఐర్లాండ్, స్కాట్లాండ్, పాపువా న్యూ గినియా, కెనడా, నేపాల్, ఒమన్, నమీబియా అర్హత సాధించగా... చివరి జట్టుగా ఆఫ్రికా దేశం ఉగాండా కూడా టీ20 వరల్డ్ కప్ కు అర్హత పొందింది. ఈ వరల్డ్ కప్ లో 20వ జట్టు ఉగాండానే. అర్హత పోటీల్లో ఆ జట్టు మొత్తం 6 మ్యాచ్ లు ఆడి 5 విజయాలు నమోదు చేయడం విశేషం. ఉగాండా ఓ ఐసీసీ టోర్నీకి క్వాలిఫై కావడం ఇదే మొదటిసారి. దాంతో ఆ దేశంలో సంబరాలు చేసుకుంటున్నారు. ఈసారి ఆఫ్రికా నుంచి నమీబియా, ఉగాండా రూపంలో రెండు దేశాలు అర్హత పోటీల ద్వారా టీ20 వరల్డ్ కప్‌లో అడుగుపెడుతున్నాయి.

**టీ20 వరల్డ్ కప్-2024లో ఆడే 20జట్లు ఇవే...**

వెస్టిండీస్, అమెరికా, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, ఇండియా, పాకిస్థాన్, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్, నెదర్లాండ్స్, ఐర్లాండ్, స్కాట్లాండ్, పాపువా న్యూ గినియా, కెనడా, నేపాల్, ఒమన్, నమీబియా, ఉగాండా.

### శ్రీనగర్ ఎన్ఐటీలో తెలుగు విద్యార్థుల ఆందోళన

శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లోని శ్రీనగర్ ఎన్ఐటీలో మతపరమైన ఆందోళనల కారణంగా హాస్టళ్లు ఖాళీ చేయిస్తుండటంతో అక్కడ చదువుతున్న తెలుగు విద్యార్థులు ఆందోళనకు దిగారు. మతపరమైన అంశంపై సామాజిక మాధ్యమాల్లో పోస్టులపై కొందరు విద్యార్థులు ఆందోళన చేపట్టారు. దీంతో ఎన్ఐటీ అధికారులు విద్యార్థులను హాస్టళ్ల నుంచి ఖాళీ చేయిస్తున్నారు. డిసెంబరు 20లోగా పరీక్షలు ఉన్నప్పటికీ... రెండు వర్గాల విద్యార్థుల మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల దృష్ట్యా ఎన్ఐటీ యంత్రాంగం హాస్టళ్లను ఖాళీ చేయిస్తోంది. హఠాత్తుగా హాస్టళ్లు ఖాళీ చేయమనడంతో ఇక్కడ చదువుతున్న తెలుగు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సుమారు 300 మంది తెలుగు విద్యార్థులు ఎన్ఐటీలో విద్యనభ్యసిస్తున్నారు. శ్రీనగర్ నుంచి అత్యవసరంగా ప్రయాణం చేసేందుకు విమానాలు, రైలు సదుపాయం లేకపోవడంతో తమను ఆదుకోవాలని ఏపీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలను విజ్ఞప్తి చేస్తున్నారు.

## పొన్నవోలుపై కోర్టు ధిక్కరణ

# కేసు నమోదు చేయాలి: వర్ల

- చంద్రబాబును లక్ష్యంగా చేసుకుని పొన్నవోలు విపరీత పోకడలు
- జగన్ రెడ్డి కళ్లలో ఆనందం కోసమే చట్టవిరుద్ధ చర్యలు
- స్కిల్ కేసులో విస్మయకరంగా పొన్నవోలు విన్యాసాలు

ఏఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డిపై సీఎస్ జవహర్‌రెడ్డికి పిర్యాదు చేసిన టీడీపీ బృందం



అమరావతి: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై తప్పుడు కేసులు పెట్టి తప్పుడు సాక్ష్యాలు సృష్టిం చడమే లక్ష్యంగా అడిషనల్ అడ్వొకేట్ జనరల్ (ఏఏజీ) పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య విమర్శించారు. స్కిల్ కేసులో అడిషనల్ అడ్వొకేట్ జనరల్(ఏఏజీ) పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వ్యవహరించిన తీరు, చంద్రబాబు నాయుడి బెయిల్ తీర్పుపై పొన్నవోలు చేసినవ్యాఖ్యలు న్యాయవ్యవస్థను కించపరిచేలా ఉన్నాయంటూ టీడీపీ బృందం బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) జవహర్‌రెడ్డిని కలిసి పిర్యాదుచేసింది. ఆ వివరాలను వర్ల రామయ్య మీడియాకు వివరిస్తూ 'టార్గెట్ చంద్రబాబు' అన్న జగన్‌రెడ్డి లక్ష్యం కోసం చెప్పినట్లు వింటాడని అడిషనల్ అద్వకేట్ జనరల్ పదవిని అదనంగా సృష్టించుకున్నారన్నారు. చంద్రబాబునాయుడిపై తప్పుడు కేసులుపెట్టి తప్పుడు సాక్ష్యాలు సృష్టించడమే ఏఏజీ ప్రధాన విధి. ఏఏజీ చర్యలన్నీ ఆవిధంగానే ఉన్నాయి. అద్వకేట్ జనరల్(ఏజీ)గా ఉన్న శ్రీరాం చట్టపరిధిలో వ్యవహరిస్తూ.. ప్రభుత్వ చట్టవ్యతిరేక కార్యక్రలాపాలను సమర్థించడం లేదు. అందుకే ఏఏ జీ పదవి సృష్టించారు. పొన్నవోలు తీరు చూస్తుంటే బానిసలుసైతం విస్మయంచెందేలా ఉంది. పొన్నవోలు జగన్‌రెడ్డి కాళ్ల దగ్గర పడిపోయారు. చంద్రబాబు నాయుడిని జనం దృష్టిలో ఒక ముద్దాయిగా చూపిం చేందుకు పొన్నవోలు ఎంతో తాపత్రయపడుతున్నారు. జగన్‌రెడ్డి కళ్లల్లో ఆనం దం కోసమే ఏఏజీ చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. స్కిల్‌కేసులో పొన్నవోలుచేసిన విన్యాసాలు న్యాయ కోవిదులకే విస్మయం కలిగిస్తున్నాయి. విచారణాధికారులు ఏర్పాటుచేసే పత్రికా సమావేశాల్లో ప్రభుత్వ అద్వకేట్లు మాట్లాడటం ఏపీలోనే చూస్తున్నాం. గతంలో ఏజీలు, ఏఏజీలు పత్రికా సమావేశాల్లో పాల్గొన్న దాఖలాలు లేవు. జగన్‌రెడ్డి కళ్లల్లో ఆనందం కోసం సిఐడీ నిర్వహిస్తున్న అన్ని పత్రికా సమావేశాల్లో పొన్నవోలు మాట్లాడుతున్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఏపీ హైకోర్టు చాలా సునిశితంగా పరిశీలించి చంద్రబాబునాయుడికి బెయిల్ మంజూరు చేస్తే ఆ తీర్పు ఇచ్చిన జడ్జిని తప్పుపడుతూ ఏక వచనంతో పొన్నవోలు మాట్లాడారు. తీర్పుపై పొన్నవోలుకు అభ్యంతరం ఉంటే సుప్రీంకోర్టులో అప్పీలు చేసుకోవాలి. అంతేగానీ... న్యాయమూర్తులను కించ పరిచేలా మాట్లాడటం సరికాదు. న్యాయవ్యవస్థను, న్యాయమూర్తులను కించ పరిచేలా మాట్లాడుతూ, సీనియర్ రాజకీయనాయకుడిని వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ ఇష్టమొచ్చినట్లు వ్యాఖ్యలు చేయడం న్యాయస్థా నాలను ధిక్కరించడమే. అడిషనల్ అద్వకేట్ జనరల్‌గా పొన్నవోలును నియమించింది ప్రభుత్వ ప్రధాన కార్యదర్శే. అందుకే సీఎస్‌కు పిర్యాదుచేశాం. పొన్నవోలు కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారు. తన బాధ్యతల పరిధిని దాటి మాట్లాడారు. పొన్నవోలును సస్పెండ్ చేసి ఆయనపై వెంటనే కోర్టు ధిక్కరణ కేసు నమోదు చేయాలి. న్యాయవ్యవస్థపై, న్యాయమూర్తులపై అభ్యంతరకరంగా మాట్లాడిన పొన్నవోలుకు ఒక్కరోజు కూడా ఏఏజీగా కొనసాగే నైతికహక్కు లేదు. జగన్‌మోహన్‌రెడ్డి కళ్లలో ఆనందం చూడటం కోసం విపరీత పోకడలు పోతున్న పొన్నవోలును తెలుగుదేశం పార్టీ వదిలిపెట్టదు. పార్టీ తరపున ఆయనపై కోర్టు ధిక్కరణ కేసు నమోదు చేస్తాం. అపాయింటింగ్ అథా రిటీగా ప్రభుత్వం తరపున సీఎస్ కూడా పొన్నవోలు పై కేసు నమోదు చేయాలి. అధికారులు తమ పరిధి దాటి వ్యవహరించకూడదని హెచ్చరిస్తున్నాం. రాబో యే తెలుగుదేశం ప్రభుత్వంలో తమ పరిధి దాటి వ్యవహరించిన అధికారులపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటాం. సీఎస్‌ను కలిసిన టీడీపీ బృందంలో ఎమ్మెల్సీ అశోక్ బాబు, అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ, రాష్ట్ర కార్యదర్శి దేవతోటి నాగరాజు, రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి కంభంపాటి శిరీష, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కోడూరి అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# నాలుగున్నరేళ్లలో జగన్‌రెడ్డి బీసీలకు చేసింది శూన్యం

## ఎన్నికలు సమీపిస్తున్నాయనే బీసీల జపం మొదలెట్టాడు: బుద్దా



అమరావతి: తడిగుడ్డతో బీసీల గొంతు కోసింది ఎవరంటే చిన్నపిల్లలు కూడా జగన్‌రెడ్డేనని చెబుతారని టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న విమర్శించారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక 74 మంది బీసీల్ని దారుణంగా హత్యచేయించి, దాదాపు 800 మందిపై అక్రమ కేసులు పెట్టి వేధించాడని దుయ్యబట్టారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం బుద్దా వెంకన్న విలేకరులతో మాట్లాడుతూ జగన్‌రెడ్డి ముమ్మాటికీ బీసీల ద్రోహి అన్నారు. ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి బీసీల గురించి మాట్లాడటం దయ్యాలువేదాలు వల్లించినట్టుగా ఉంది. బీసీల గురించి వైసీపీ అధ్యక్షుడిగా, రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్‌రెడ్డి మాట్లాడాలి. గుమాస్తాగిరీ చేసుకునే సజ్జలకు ఏంహక్కు,అధికారం ఉన్నాయని బీసీల గురించి మాట్లాడుతున్నాడు. అసలు బీసీల గురించి మాట్లాడటానికి ప్రభుత్వంలో, వైసీపీలో సరైన బీసీ నాయకుడే లేడా అని బుద్దా ప్రశ్నించారు.

**తన దోపిడీ కోసం రాష్ట్రాన్ని 5 భాగాలుగా విడగొట్టిన గజదొంగ జగన్ రెడ్డి**

బీసీల సంక్షేమానికి వెచ్చించాల్సిన రూ.75 వేల కోట్ల సబ్ ప్లాన్ నిధుల్ని జగన్ రెడ్డి దారి మళ్లించాడు. టీడీపీ ప్రభుత్వంలో బీసీ ఫెడరేషన్లు, కార్పొరేషన్ల ద్వారా 4 లక్షల మందికి రూ.3,700 కోట్ల స్వయం ఉపాధి రుణాలు అందిస్తే, జగన్ రెడ్డి 56 ఉత్తుత్తి బీసీ కార్పొరేషన్లు పెట్టి, రూపాయి కూడా సాయం చేయలేదు. 74మంది బీసీలను దారుణంగా హత్యచేయించిన దుర్మార్గుడు జగన్‌రెడ్డి. రాష్ట్రాన్ని 5 భాగాలుగా విడగొట్టి.. తన వర్గం వారిని సామంతరాజులుగా నియమించి, వారి ద్వారా జగన్ తన దోపిడీని సాగిస్తున్నాడు. చిత్తూరు నుంచి శ్రీకాకుళం వరకు ఒక్క జిల్లాలో అయినా ఒక్క బీసీ నాయకుడికి తగిన ప్రాధాన్యత...ప్రాముఖ్యం జగన్ పాలనలో ఉందా? ఆఖరికి నూటికి 90మంది బీసీలు..ఎస్సీలు ఉండే ఉత్తరాంధ్ర ప్రాంతానికి ఇన్‌ఛార్జ్‌గా వైవీ సుబ్బారెడ్డిని జగన్‌రెడ్డి నియమించాడు. అదీ జగన్‌రెడ్డికి బీసీలపైఉన్న ప్రేమ. కేవలం ఎన్నికలు సమీపిస్తున్నాయనే జగన్‌రెడ్డి ఇప్పుడు బీసీల జపం మొదలెట్టాడు. బీసీ మంత్రుల బస్సుయాత్ర అనే దానికంటే బేవర్స్ మంత్రుల బస్సుయాత్ర అంటే సముచితంగా ఉంటుంది. పేరుకే బీసీ మంత్రులు. వారికి ఎలాంటి అధికారాలు హక్కులు లేవన్నది ప్రజలకు కూడా బాగా తెలుసు. బీసీల్లో ఎక్కువ మంది పేదలే. వారిలో చాలామంది పూటగడవడమే కష్టంగా జీవిస్తుంటారు. అలాంటి బీసీల కడుపుపై కొట్టేలా జగన్‌రెడ్డి ఇసుక దోపిడీకి తెరలేపాడు. కల్తీ మద్యాన్ని అధికధరకు నగదుచెల్లింపులకు అమ్ముతూ, బీసీల కష్టార్జితాన్ని దోచుకున్న గజదొంగ జగన్‌రెడ్డి. ఆ గజదొంగకు వంత పాడుతున్న చిన్నదొంగలు 5 గురు సామంతరాజులు. నాలుగున్నరేళ్లలో బీసీ వర్గాలకు ఈమంచి చేశానని చెప్పుకోలేని దుస్థితిలో జగన్ ఉన్నాడని బుద్దా విమర్శించారు.

**చంద్రబాబు అమలు చేసిన అనేక పథకాల్ని జగన్ ఎందుకు రద్దు చేశాడు**

జగన్‌రెడ్డి బీసీల పక్షపాతే అయితే.. చంద్రబాబు బీసీల కోసం అమలుచేసిన అనేక పథకాల్ని ఎందుకు రద్దు చేశాడు? ఆదరణపథకం ఏమైంది? అన్న క్యాంటీన్లు ఎందుకు మూసేశారు? ఎందరు బీసీలకు జగన్‌రెడ్డి హయాంలో సీఎం రిలీఫ్ ఫండ్ సాయం అందింది? అసలురాష్ట్రంలో ఎక్కడైనా సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఒక్క దళితుడు, ఒక్క బీసీ, ఒక్క మైనారిటీకైనా జగన్‌రెడ్డి పైసా సాయం అందించాడా? బీసీలకు రాజ్యసభ పదవులు, మంత్రి పదవులు, కార్పొరేషన్ ఛైర్మన్లు ఇస్తే మొత్తం బీసీ వర్గాన్ని ఉద్ధరించినట్టు కాదు జగన్‌రెడ్డి. కేవలం జగన్‌రెడ్డి భజన చేస్తూ.. ఆయన చుట్టూ తిరిగే ఒక 50, 100మందికి పదవులిస్తే.. మొత్తం బీసీ వర్గాన్నే బాగుచేసినట్టు కాదు. చంద్రబాబు హయాంలో ఎందరు బీసీ నేతలు కీలక పదవుల్లో కొనసాగారో, జగన్‌రెడ్డి వచ్చాక ఎందరికి ముఖ్యమైన పదవులుఇచ్చాడో చూస్తే,ఆ విషయంలో కూడా జగన్‌రెడ్డికి సున్నా మార్కులే పడతాయని బుద్దా తెలిపారు.

**బీసీల మధ్య చిచ్చుపెట్టడానికే కులగణన**

త్వరలోనే చంద్రబాబునాయుడితో టీడీపీ బీసీ నేతలందరం సమావేశమై ప్రజల్లోకి వెళ్లేలా కార్యాచరణ ప్రకటిస్తాం. జగన్‌రెడ్డి అతని మంత్రులు బస్సుయాత్ర చేసినా బీసీలు ఎవరూ వారిని ఆదరించలేదు. టీడీపీ బీసీ నేతలు ఆటోల్లో వెళ్లినా బీసీలు అక్కున చేర్చుకుంటారు. జగన్‌రెడ్డి చేయిస్తానంటున్న కులగణన ముమ్మాటికీ బీసీల మధ్య చిచ్చుపెట్టడానికే. తెలుగుదేశానికి పడే బీసీల ఓట్లు తొలగించడానికే జగన్ కులగణన అంటున్నాడు. బీసీలు ప్రతిరోజూ తమఓటు ఉందో లేదో సరిచూసుకోవాలి. ఓటు లేకపోతే వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసి పోరాడైనా ఓటు సాధించాలని బుద్దా వెంకన్న సూచించారు.

## యువగళం ప్రభంజనంతో
# తాడేపల్లి ప్యాలెస్‌లో బీటలు

**- యువగళం పాదయాత్ర ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్న ప్రత్తిపాటి పుల్లారావు**

**కాకినాడ (చైతన్యరథం):** తెదేపా ప్రధాన కార్యదర్శి లోకేష్ అధ్వర్యంలో పునఃప్రారంభమైన యువగళం పాదయాత్ర ప్రభంజనంతో తాడేపల్లి ప్యాలెస్‌లో బీటలు వారుతున్నాయని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. జనజాతరలా సాగుతున్న యువగళానికి అన్నివర్గాల ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, వారి కష్టాలు వింటూ, కన్నీళ్లు తుడుస్తూ లోకేష్ ముందుకు సాగిపోతున్నారని ప్రత్తిపాటి తెలిపారు. అంతలా జనంతో మమేకం అవుతూ లోకేష్ వేస్తున్న ప్రతి అడుగు జగన్ గుండెల్లో గుబులు పుట్టిస్తోందన్నారు. యువగళం పాదయాత్ర ఏర్పాట్లపై కాకినాడలోని తెలుగుదేశం కార్యాలయంలో నియోజకవర్గాల ఇన్‌ఛార్జులు, ముఖ్య నేతలతో జోన్-2 ఇన్‌ఛార్జిగా గురువారం ప్రత్తిపాటి పుల్లారావు సమీక్షా సమావేశం నిర్వహించారు. యాత్ర సాగే నియోజకవర్గాల పరిధిలో కార్యక్రమం అద్భుతంగా సాగేలా ఏర్పాట్లు చేయాలని వారందరికీ సూచించారు. లోకేశ్ పాదయాత్ర శుక్రవారం ఉదయంకి కాకినాడ నగర పరిధి బాలయోగి సెంటర్‌కు చేరుకోనుంది. ఆ సందర్భంగా పాదయాత్రలో తెదేపా, జనసేన శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం




చేయాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. లోకేశ్ కాకినాడలో మధ్యాహ్న భోజన విరామం, రాత్రి బస చేయనున్న ప్రాంతాలను తెదేపా నేతలతో కలిసి పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ప్రత్తిపాటి జగన్ ప్రభుత్వ తీరుపైనా తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. చేతుల్లో అవకాశం ఉన్నప్పుడు కృష్ణా, గోదావరి జలాల్ని సద్వినియోగం చేసుకోని జగన్ రెడ్డి ఇప్పుడు నాగార్జున సాగర్ వద్ద పోలీసుల మోహరింపుతో కొత్త నాటకాలకు తెరలేపారని ప్రత్తిపాటి విమర్శించారు. జగన్ నాలుగున్నరేళ్ల పాలనలో సాగునీటి ప్రాజెక్టుల్ని పూర్తిగా గాలికి వదిలేసిన కారణంగా రాష్ట్రానికి ఈ దుస్థితి తలెత్తిందని, రానున్న రోజుల్లో చుక్క నీటికి కూడా కటకటలాడాల్సిన దుస్థితి దాపురిస్తుందని ప్రత్తిపాటి ఆందోళన వ్యక్తం చేశారు.

## మార్కాపురంలో వైసీపీ దుర్మార్గాలు ఆగాలంటే వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించండి

**- మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి**



**మార్కాపురం (చైతన్యరథం):** మార్కాపురం పట్టణంలోని 12వ వార్డులో "బాబు షూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమాన్ని మార్కాపురం మాజీ శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వార్డులో చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి భవిష్యత్తులో తెలుగుదేశం ప్రభుత్వంలో అందించబోయే మహాశక్తి పథకాల గురించి వివరించారు. మాజీ శాసనసభ్యులు మాట్లాడుతూ.. వార్డులో మహిళలు, అన్ని వర్గాల వారు చంద్రబాబు నాయుడుని 73 ఏళ్ల వయసులో దొంగ కేసులు బనాయించి అక్రమంగా అరెస్టు చేయటం దుర్మార్గమని చెబుతున్నారని, తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన వెంటనే మార్కాపురం ప్రత్యేక జిల్లా ప్రకటిస్తామని, వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగు నీరు అందించడమే తమ ప్రథమ లక్ష్యమని వివరించారు. మార్కాపురంలో ప్రతి ఒక్కరూ వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేసినా ఇక్కడి వైసీపీ నాయకుల దుర్మార్గాలను, అరాచకాలను ప్రోత్సహించినట్టేనని దయచేసి వచ్చే ఎన్నికల్లో ఈ దుర్మార్గులను ఇంటికి పంపించాలంటే తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం నాయకులు, 12వ వార్డు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అన్న క్యాంటీన్ ప్రారంభం



**గుంటూరు పశ్చిమ (చైతన్యరథం) :** నియోజకవర్గంలోని చుట్టగుంట పోలేరమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ నాయకులు ఉయ్యూరు ఫౌండేషన్ అధినేత ఉయ్యూరు శ్రీనివాస్ సహకారంతో మొబైల్ "అన్న క్యాంటీన్" గురువారం ప్రారంభించారు. పశ్చిమ నియోజకవర్గంలో పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలు ఆకలితో ఉండకూడదు అనే ధ్యేయంతో అన్న క్యాంటీన్ ప్రారంభించామని, ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మచిలీపట్నం ప్రభుత్వాస్పత్రి వద్ద ఉద్రిక్తత

- సాధారణ మరణం చెందిన వ్యక్తి శవపరీక్షకు యత్నం
- పోలీసులు పోస్టుమార్టానికి యత్నిస్తున్నట్లు బంధువుల ఆరోపణ
- పోలీసుల తీరును నిరసిస్తూ ఆస్పత్రి వద్ద బంధువుల ఆందోళన
- ఆందోళనకు మద్దతు తెలిపిన మాజీ మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం (చైతన్యరథం):** గుండెపోటుతో చనిపోయిన వ్యక్తికి మచిలీపట్నంలోని ప్రభుత్వ ఆస్పత్రిలోని వైద్యులు పోస్టుమార్టం చేయడం పలువుర్ని విస్మయానికి గురిచేస్తుంది. గురువారం మచిలీపట్నం పోతేపల్లి గ్రామానికి చెందిన బొర్ర పున్నారావు గుండెపోటుతో చనిపోయారు. పున్నారావుకు గుండె నొప్పి రావడంతో తొలుత కుటుంబ సభ్యులు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అయితే పున్నారావు అప్పటికే చనిపోవడంతో బందువులకు సమాచారం అందించిన వైద్యులు... పోస్టుమార్టం చేయాలని మృతదేహాన్ని బలవంతంగా మార్చురీకి తరలించారు. సాధారణ మరణం చెందిన వ్యక్తికి శవపరీక్షకు యత్నించడం ఏంటని బంధువులు ముక్కున వేలేసుకున్నారు. పున్నారావు మృతిపై తమకు ఎటువంటి అనుమాలు లేవని మార్చురీ వద్ద నుంచి వెళ్లిపోయిన స్థానిక ఎస్ఐ.... అనంతరం పున్నారావు మృతిపై పలు అనుమానాలు ఉన్నాయంటూ మాటమార్చారు. పోలీసులే కావాలని పోస్టుమార్టానికి యత్నిస్తున్నట్లు బంధువులు ఆందోళనకు దిగారు. ఘటన గురించి తెలుసుకున్న మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ఆస్పత్రి వర్గాల నుంచి వివరణ కోరారు. పోలీసులే పోస్టుమార్టం చేయాలని కోరడంతోనే తాము పోస్టుమార్టానికి యత్నిస్తున్నామని వైద్యులు తెలిపారు. సాధారణ మృతికి



పోస్టుమార్టం చేయాల్సిన అవసరం ఎంటో చెప్పాలని స్థానిక పోలీసుల్ని కొల్లు రవీంద్ర ప్రశ్నించారు. వారి నుంచి సరైన సమాధానం రాకపోవడంతో విషయాన్ని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఘటనపై పూర్తి విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారులు సమాధానం చెప్పినా స్థానిక పోలీసుల నుంచి సహకారం లేకపోవడం, పొంతలేని సమాధానం చెప్పడంపై కొల్లు రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గుండెపోటుతో ఒక వ్యక్తి చనిపోతే తమకు అనుమానాలు ఉన్నాయని మృతదేహాన్ని సైతం కుటుంబ సభ్యులకు అప్పగించకుండా అటు పోలీసులు... ఇటు ఆస్పత్రి వర్గాలు ఇబ్బందులకు గురిచేయడం దారుణమన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో జవాబుదారీతనం లేని అధికారులు ఉండడం దురదృష్టకరమని మండిపడ్డారు. తక్షణమే పున్నారావు మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు వెంటనే అప్పగించాలని లేదంటే ఆస్పత్రి వద్ద పెద్దఎత్తున ఆందోళన చేస్తామని కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

## యువగళం పాదయాత్ర విజయవంతం చేయ్యండి

**- జ్యోతుల నవీన్**

**కాకినాడ (చైతన్యరథం) :** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న యువగళం వివరాలను తెలుగుదేశం పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ మీడియాకు తెలియజేస్తూ లోకేష్ పాదయాత్ర కాకినాడ జిల్లా లో డిసెంబర్ 1 వ తేదీన చొల్లంగి పేట వద్ద మన జిల్లాలో ప్రారంభం కానుందని ఈ యాత్రకు సంబంధించిన ఏర్పాట్లు తమ పార్టీ నాయకులు అశేషమైన కార్యకర్తల



సహకారంతో ఇప్పటికే ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారని తాను కూడా సీనియర్ నాయకుల సలహాలు సూచనలతో అన్ని రకాల పర్మీషన్‌లు తీసుకున్నట్లు తెలిపారు. అలాగే జిల్లాలో ఉన్న అన్ని నియోజకవర్గాల ఇన్చార్జ్ లు పాదయాత్ర విజయవంతం చెసేందుకు వారి వారి స్థాయిలో తలమునకలై ఉన్నారని శుక్రవారం రోజు చొల్లంగి పేట వద్ద ఘన స్వాగతం పలికి జగన్నాథపురం, సినిమా రోడ్డు, జిల్లా పోలీస్ కార్యాలయం, నాగమల్లి తోట, మీదగ వెళ్లి సర్పవరం కూడలిలో బహిరంగ సభ నిర్వహించుకుని రాత్రి బస తిమ్మాపురం తరువాత రోజు పిఠాపురం, తుని, వరకు మన జిల్లాలో ఈ పాదయాత్ర దిగ్విజయంగా సాగుతోందని, సాగాలని దానికి ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు పాదయాత్ర విజయవంతం చెసేందుకు కృషి చేయాలని జిల్లా అధ్యక్షులు నవీన్ కోరారు.

## వైసీపీ దొంగ ఓట్లు బయటపడతాయని మా కార్యకర్తలపై దాడులు..



- టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి ఫైర్
- క్లస్టర్ ఇన్చార్జిల సమావేశంలో మాజీ మంత్రి అనిల్ రౌడీయిజం పై కోటంరెడ్డి ఆగ్రహం..
- ఓటమి భయంతోనే అనిల్ మా కార్యకర్తలపై దాడులను ప్రోత్సహిస్తున్నాడని మండిపాటు..
- ఇక నుంచి సిటిలో యుద్ధం స్టార్ట్ చేస్తామని క్లస్టర్ ఇంచార్జిలతో చెప్పిన కోటంరెడ్డి..

**నెల్లూరు (చైతన్యరథం):** సిటీ నియోజకవర్గంలో ఉన్న దొంగ ఓట్లు బయటపడతాయని భయంతోనే.. ఓటర్ వెరిఫికేషన్‌కి వెళ్తున్న తమ కార్యకర్తలపై అనిల్ దాడులు చేస్తున్నాడని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మండిపడ్డారు. దాడులకు ప్రతి దాడులు ఉంటాయని ఆయన హెచ్చరించారు.. క్లస్టర్ ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించని ఆయన.. అనిల్ రౌడీయిజంపై ఘాటుగా స్పందించారు.. తమ కార్యకర్తల జోలికొస్తే తరిమి తరిమి కొడతామని హెచ్చరించారు..

ఇంటింటికి వెళ్లి ఓటర్ వెరిఫికేషన్ చేస్తే తప్పేంటని ఆయన ప్రశ్నించారు.. రాష్టంలో ఎక్కడా అభ్యంతరం రావడం లేదని.. నెల్లూరు సిటిలో మాత్రమే అనిల్ గుండాలు రెచ్చిపోతున్నారని మండిపడ్డారు. టీడీపీ కార్యకర్తలకు అండగా ఉంటానని.. ఇక నుంచి యుద్ధం స్టార్ట్ చేస్తామని కోటంరెడ్డి హెచ్చరించారు.. ఈ సమావేశంలో విజయ భాస్కర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జి లు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రకు మన్నవ మోహనకృష్ణ సంఘీభావం

**- గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ప్రస్తుత పరిస్థితిని యువతనేత దృష్టికి తీసుకొచ్చిన మన్నవ**



**ముమ్మిడివరం (చైతన్యరథం):** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువగళం రధసారధి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నాయకులు మన్నవ మోహన కృష్ణ పాల్గొని తన సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో జరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల గురించి లోకేష్‌కు మోహనకృష్ణ వివరించారు. పశ్చిమ నియోజకవర్గంలో వైసీపీ ఎమ్మెల్యేలు దొంగ ఓట్లు సృష్టిస్తున్నారని, ఈ విషయంపై ఇప్పటికే తాము ఎన్నికల అధికా రులకు ఫిర్యాదు చేశామని మోహనకృష్ణ లోకేష్ కు వివరించారు. వైసీపీ ప్రభుత్వం చేసే అరాచకాల నుండి రాష్ట్రాన్ని, ప్రజలను రక్షించుకోవాలని, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రావటానికి ప్రతి ఒకరు కృషి చేయాలని ఈ సందర్భంగా లోకేష్ సూచించారు. తెలుగుదేశంపార్టీకి నిస్వార్థంగా పనిచేసే మన్నవ మోహన కృష్ణ లాంటి వారికీ భవిష్యత్తులో ఖచ్చితమైన ఉన్నత స్థానాన్ని కల్పిస్తుందని మన్నవ మోహనకృష్ణకు లోకేష్ భరోసా ఇచ్చారు.

## ఎండిన శెనగ పంట సర్కారు రికార్డుల్లో లేదంట

**- కాలవ విమర్శ**



**రాయదుర్గం (చైతన్యరథం):** అనంతపురం జిల్లాలో ఖరీఫ్ పంటలు దెబ్బతిని అప్పులపాలైన రైతులకు రబీ సేద్యం కూడా చేదు అనుభవాన్నే మిగిల్చిందని మాజీ మంత్రి, టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆయన కనేకల్లు మండలం మాల్యం గ్రామంలో టీడీపీ నాయకులు, రైతులతో కలిసి ఎండిపోతున్న పప్పుశెనగ పంటను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పంట దిగుబడులు లేక పెట్టుబడులు రాక తీవ్ర ఆందోళన మధ్య సగటు రైతు జీవనం దుర్భరంగా మారిందన్నారు. మాల్యం గ్రామానికి చెందిన శివ రాజు అనే రైతు తనకున్న 17 ఎకరాల్లో పప్పుశెనగ పంట పెట్టి, తీవ్రంగా నష్టపోయానని కాలవతో తన బాధను వ్యక్తం చేశాడు. తాను పెట్టిన పంట వివరాలను ప్రభుత్వ అధికారులు ఇంతవరకు రికార్డు కూడా చేయలేదన్నారు. ఏ రైతు ఎంత విస్తీర్ణంలో ఏ పంటలు పెట్టాడో ప్రభుత్వ అధికారులు నమోదు చేయకపోతే నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం ఎలా అందుతుందని ముఖ్యమంత్రిని, వ్యవసాయ శాఖ మంత్రిని కాలవ సూటిగా ప్రశ్నించారు.

గత ప్రభుత్వంలో పంట నష్టపోతే తనకు రూ.2.50 లక్షలు పంటల భీమా పరిహారం అందిందని సదరు రైతు కాలవకు గుర్తు చేశారు. నాలుగేళ్లలో మూడుసార్లు అకాల వర్షాలతో పంటలు నష్టపోయారని కాలవ పేర్కొన్నారు. శెనగ పంట ఇ-క్రాప్ బుకింగ్ ఇంతవరకు ఎందుకు ప్రారంభించలేదని అధికారులను నిలదీశారు. ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ఎండిపోయిన పంట పొలాలను క్షేత్ర స్థాయిలో ఎందుకు పరిశీలన చేయడం లేదో చెప్పాలన్నారు. కనీసం రైతులు ఎటువంటి పంటలు పెట్టారో కూడా ఎమ్మెల్యేకి అవగాహన లేకపోవడం బాధ్యతా రాహిత్యమన్నారు. వారంలోపు ఈ క్రాప్ బుకింగ్ ప్రారంభించకపోతే తాను రైతులందర్ని ఏకంచేసి కనేకల్లు తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసనకు కూర్చుంటానని కాలవ హెచ్చరించారు. కనేకల్లు మండలంలోనే సుమారు 14వేల ఎకరాల్లో దెబ్బ తిన్న పప్పుశెనగ రైతులకు ప్రభుత్వం భరోసా కల్పించడానికి ముందుకు రావాలని ఆయన డిమాండ్ చేశారు.

జిల్లా వ్యాప్తంగా దాదాపు 60వేల ఎకరాల పైచిలుకు పంటలకు నష్టం జరిగినా, ప్రభుత్వం ఎందుకు మెలుకోవడం లేదని కాలవ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లాలేప్ప, సర్పంచ్ జయరాం చౌదరి, ఎంపీటిసి నరేంద్ర చౌదరి, ఆది, అశోక్ గౌడ్, శరభన గౌడ్,పాటిల్ యువరాజు, కలేకుర్తి సుదర్శన్, మల్యం క్రిష్ట,యువత నాగరాజు, అంజి తదితరులు పాల్గొన్నారు.

## దోచుకోవడం.. దాచుకోవడం.. తప్ప జగన్ రెడ్డి చేసిందేమీ లేదు

**- రాష్ట్రంలో వ్యవస్థలను నిర్వీర్యం చేసి సెంట్రలైజ్డ్ దోపిడీతో తాడేపల్లి ఖజానా నింపుకున్నారు**

**- మండిపడ్డ మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు**




**మైలవరం (చైతన్యరథం):** మైలవరం నియోజకవర్గం రెడ్డిగూడెం మండలం సీతారాంపురంలో జరిగిన బాబుష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి వారికి తెలుగుదేశం మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను, తెలుగుదేశం, జనసేన ప్రభుత్వం వస్తే కలిగే లబ్ధిని వివరిస్తూ కరపత్రాలు పంచారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ, జనసేన ప్రభుత్వం అధికారంలోకి రావడం తథ్యమని, జగన్ రెడ్డి 53 నెలల్లో దోచుకోవడం దాచుకోవడం తప్ప చేసిందేమీ లేదన్నారు. రాష్ట్రంలో వ్యవస్థలను నిర్వీర్యం చేసి సెంట్రలైజ్డ్ దోపిడీతో తాడేపల్లి ఖజానా నింపుకున్నారు. ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు ఎంతమందికైనా అమ్మఒడి అని ప్రచారం చేసి అధికారంలోకి వచ్చాక ఒక్కరికే అంటూ అదీ కోతలు పెట్టి మోసం చేశారు. భవిష్యత్తుకు గ్యారెంటీలో తేదేపా హామీ ఇచ్చిన 6 పథకాలతో ప్రతి ఒక్క కుటుంబానికి భారీగా లబ్ధి చేకూరుతుంది. రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలను రక్షించేందుకు తెలుగుదేశం పార్టీ బీసీల రక్షణ చట్టం చేస్తుంది. ఇంటింటికి మంచినీటి కుళాయి.. పేదల ఆదాయాన్ని రెట్టింపు చేసే ప్రణాళికను తెలుగుదేశం పార్టీ ప్రకటించింది.

## రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన ఘనుడు జగన్‌రెడ్డి

**- ఎమ్మిగనూరులో బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న బివి జయనాగేశ్వరరెడ్డి**



**ఎమ్మిగనూరు (చైతన్యరథం):** చంద్రబాబుతోనే రాష్ట్రానికి భవిష్యత్ ఉంటుందని, టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని, పేదలకు సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందజేస్తామని రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు బివి జయనాగేశ్వరరెడ్డి వ్యాఖ్యానించారు. బాబు ష్యూరిటీ– భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మిగనూరు పట్టణంలోని 33వ వార్డులో కమిటీ సభ్యులు, టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి పర్యటించారు. ప్రజలతో మమేకమై వైసిపి పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన ఘనుడు జగన్‌రెడ్డి అని జయనాగేశ్వరరెడ్డి మండిపడ్డారు.

పేదలకు సెంటు పట్టా పేరుతో వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు వేల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారన్నారు. అభివృద్ధిలో రాష్ట్రాన్ని ఐదేళ్ళు వెనక్కి తీసుకువెళ్లారన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో 24 గంటలు కరెంట్ ఇస్తే, వైసీపీ ప్రభుత్వంలో ఇష్టానుసారంగా కరెంట్ కోతలు విధిస్తూ సమాధానం చెప్పేవారు కరువయ్యారని దుయ్యబట్టారు. తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు తెలియజేసి సమస్యలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాసేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చా

**- బాపట్ల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ**



**బాపట్ల (చైతన్యరథం):** ప్రతి ఇంటికి తెలుగుదేశంపార్టీని చేరువ చేయడమే లక్ష్యంగా బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటికి తెలుగుదేశం మీ మాటే – నా బాట, భవిష్యత్ కు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా గురువారం బాపట్ల పట్టణంలోని 8వ వార్డ్‌లో తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి వెళ్లి తెలుగుదేశం పార్టీ విధి విధానాలు వివరించి వారిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళలకు చీర, నిత్యావసర వస్తువులు తెచ్చుకునే సంచితో పాటు పార్టీ కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం భవిష్యత్ కు గ్యారంటీ పత్రాలలో వారి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసి భవిష్యత్తు గ్యారెంటీ సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాజకీయాల్లోకి డబ్బులు సంపాదించుకోవడానికి రాలేదని, సంపాదించుకున్న తర్వాతే రాజకీయాల్లోకి వచ్చానన్నారు. పేద ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. వైసీపీ ప్రభుత్వం చేశామని చెప్పుకునే నాయకులు ఒకసారి వార్డులోకి వచ్చి ప్రజా సమస్యలు తెలుసుకోవాలన్నారు. వైసిపి ప్రభుత్వం ఒక్కచాన్స్ ఇవ్వండి అని చెప్పి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. రాబోయే ఎన్నికలో తెలుగుదేశంపార్టీ శాసనసభ అభ్యర్థిగా పోటీచేస్తున్నానని ఆశీర్వదించండి.. అంటూ ప్రజల్ని కోరారు. అధికారంలోకి వచ్చిన వెంటనే బాపట్ల ప్రజల సమస్యలను తప్పకుండ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమములో గోలపల శ్రీను, ఫరీద్ మస్తాన్, నక్క నాగేశ్వరావు, కేసన రాజు, అసోజు రామ కృష్ణ రెడ్డి,దమ్మాలపాటి రాఘవేంద్ర, కేసన ధర్మ, అసోజు యలమందమ్మా, చింత ఏసోబు, ఎస్‌కే ఖలీషా, ఎస్‌కే గాలిబ్, మహ్మద్ ఖాన్,పల్లం సరోజినీ, హైమావతి, నవనీతం, ఝాన్సీ, రాణి, రజిని, నజ్మ ,వేమవరపు సుజాత,ఇంద్రజ,మస్తానబి,పల్లం జీవన్, ఖాదర్ వాలి దమ్మలపాటి రాఘవేంద్ర తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, జనసేన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని సామాజిక వర్గాల ప్రజలను జగన్ మోసం చేశాడు

**- మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మండిపాటు**



**పుట్టపర్తి (చైతన్యరథం) :** జగన్మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అన్నింటా వెనుకబడి పోయిందని, ఒక్క మాటలో చెప్పాలంటే సర్వనాశనం అయిందని మాజీమంత్రి పల్లెరఘునాథ్ రెడ్డి వ్యాఖ్యానించారు. సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గంలో అమ్మడగూరు మండల పరిధిలోని నిలువురాతిపల్లిలో బాబు ష్యూరిటీ – భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సంధర్భంగా తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులందరికీ పథకాలన్ని అందుతాయని పల్లె హామీ ఇచ్చారు. ఒక్క చాన్స్ ఇవ్వాలని అధికారంలోకి వచ్చిన సీఎం జగన్ అన్ని సామాజిక వర్గాల ప్రజలను మోసం చేయడమే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. అన్న క్యాంటీన్లను కూడా ఎత్తివేసిన సైకో సీఎం జగన్ అని దుయ్యబట్టారు.

### నారా లోకేష్ సహకారంతో

# 65 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ

- స్త్రీ శక్తి సంక్షేమం పేరుతో మహిళలకు ఉచితంగా శిక్షణ, కుట్టు మిషన్లు అందిస్తున్న నారా లోకేష్
- శిక్షణ పొందిన "34"వ బ్యాచ్ మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ
- కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ చేసిన నియోజకవర్గ తెలుగు మహిళ విభాగం నాయకులు



**మంగళగిరి (చైతన్యరథం):** మంగళగిరిలో మహిళల జీవనోపాధి, ఆదాయ మార్గాలను పెంచడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్త్రీశక్తి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి అన్నారు. స్త్రీ శక్తి ద్వారా మంగళగిరి పట్టణం, మంగళగిరి రూరల్ మండలాల్లో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మంగళగిరి టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్ లో గురువారం నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి ఆధ్వర్యంలో సర్టిఫికెట్లు, కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. 34వ బ్యాచ్‌లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన 65 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. కుట్టు మిషన్లు అందుకున్న లబ్ధిదారులు నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆరుద్ర భూలక్ష్మి మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గంలో మహిళల ఆర్థికాభివృద్ధి, ఉపాధికి ఉచిత కుట్టు శిక్షణ తరగతులు ఎంతో దోహదపడుతున్నాయన్నారు. నారా లోకేష్ సహకారంతో కుట్టు మిషన్లను ఉచితంగా అందించడంతో పాటు శిక్షణా కాలంలో కావల్సిన స్టేషనరీ, మెటీరియల్‌ను ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రాన్ని అన్ని రంగాలలో సర్వనాశం చేశారని దుయ్యబట్టారు. సంపద సృష్టించడం ద్వారానే సంక్షేమం సాధ్యమన్నారు. ప్రస్తుతం అధిక ధరలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం చోద్యం చూస్తోందని విమర్శించారు.

రాష్ట్రం బాగుపడాలంటే మళ్లీ టీడీపీని అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్లు, అమ్మకు వందనం కింద రూ.15వేలు, ఇంట్లోని మహిళ లందరికి నెలకు రూ.1500 చొప్పున ఆర్థిక సహాయం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, మంగళగిరి నియోజకవర్గ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి, మంగళగిరి పట్టణ తెలుగు మహిళ కార్యదర్శి సింహాద్రి బేబీ రాణి, మంగళగిరి నియోజకవర్గ తెలుగు మహిళ అధికార ప్రతినిధి ఎలమంచిలి పద్మజ, మంగళగిరి నియోజకవర్గ అంగన్వాడీ సెల్ కార్యదర్శి గడ్డిపాటి తులసి తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పోవాలి..చంద్రబాబు రావాలి..

- జగన్ పాలనపై ప్రజలు విసిగిపోయారు
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్



**అమరావతి (చైతన్యరథం):** జగన్ పాలనలో రాష్ట్రం దివాళా తీసిందని, వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకుంటే తప్ప రాష్ట్రం అభివృద్ధి చెందదనే నిర్ణయానికి ప్రజలు వచ్చేశారని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు. అమరావతిలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... చంద్రబాబు రావాలి... జగన్ పోవాలని ప్రజలే స్వచ్ఛందంగా కోరుకుంటున్నారని అన్నారు. జగన్ పాలనతో ప్రజలు పూర్తిగా విసిగిపోయారని, వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకుంటే తప్ప రాష్ట్రం గాడిలో పడదన్నారు. ఎన్నికలు ఎప్పుడు వస్తాయా? అని ప్రజలు ఎదురుచూస్తున్నారని, నాలుగున్నరేళ్లలో రాష్ట్రంలో వైసీపీ అరాచకాలు, హత్యలు, అత్యాచారాలు, దాడులు పెరిగిపోయాయన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు సైకో జగన్ పాలనకు చరమగీతం పాడే రోజు దగ్గరలోనే ఉందన్నారు. పల్నాడు జిల్లాలో వైసీపీ నేత కొమ్మారెడ్డి చలమారెడ్డి అధికారాన్ని అడ్డుపెట్టుకుని సోషల్ మీడియాలో పోస్టు పెట్టారని చల్ల రాజారత్నం అనే యువకుడ్ని బెదిరించడం దారుణమన్నారు. రాజారత్నంకు చలమారెడ్డి నుంచి ప్రాణహాని ఉందని పోలీసులు ఆయనకు కల్పించి చలమారెడ్డిపై కేసు నమోదు చేయాలని పాతర్ల రమేష్ డిమాండ్ చేశారు.


## ఏపీ అభివృద్ధి చెందాలంటే రాష్ట్రంలో జగన్ పాలన పోవాలి

- చీరాలలో ఎం.ఎం. కొండయ్య ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ



**చీరాల (చైతన్యరథం):** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే, జనం బాగుపడాలంటే రాష్ట్రంలో జగన్ పాలన పోవాలని చీరాల టీడీపీ ఇన్ ఛార్జ్ ఎం.ఎం. కొండయ్య వ్యాఖ్యానించారు. బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ, ఊరూరా వాడవాడలా ప్రజా చైతన్య సదస్సులతో చీరాలలో ఎం.ఎం కొండయ్య విస్తృత పర్యటనలు చేపట్టారు. ఈ సందర్భంగా గురువారం పిట్టువారిపాలెం గ్రామంలో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేసి టీడీపీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు గౌరీ అమర్నాథ్, గ్రామ పార్టీ అధ్యక్షులు శీను నక్కల, జనార్ధన్, రవికుమార్, శ్రీనివాసరావు, తేజ ,రజిని, సుబ్బలక్ష్మి, లలిత, లావణ్య, తిరుపతి రాయుడు, వెంకటేశ్వర్లు, జగదీష్, శ్రీనివాసరావు, హరిబాబు, నాగేశ్వరరావు, మల్లి, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## పొన్నూరులో 7,8 వార్డుల్లో పర్యటించిన గౌరు చరితారెడ్డి



**పాణ్యం (చైతన్యరథం):** టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ, ప్రజావేదిక కార్యక్రమంలో భాగంగా పాణ్యం నియోజకవర్గం పాణ్యం మండల కేంద్రం 7,8 వార్డ్ లు సుంకులమ్మ గుడి,చాకలి పేట కాలనిలలో పర్యటించి టీడీపీ శ్రేణులు, జనసేన సైనికులతో కలిసి, పాణ్యం మాజీ ఎమ్మెల్యే టీడీపీ ఇంచార్జి గౌరు చరిత రెడ్డి ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేసి పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జయరామి రెడ్డి,మాజీ జెడ్పీటీసీ నారాయణమ్మ, మండల నాయకులు రమణ మూర్తి, లాయర్ బాబు, ఎంపీటిసి రంగ రమేష్, టీడీపీ అభిమానులు, జనసెన పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరి చిరు వ్యాపారులకు నారా లోకేష్ సహకారం








- టిఫిన్ బండ్లు, వెల్డింగ్ మెషిన్లు, బడ్డికొట్లు అందజేత


మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరి పట్టణం బాప్టిస్ట్ పేటకు చెందిన చిరు వ్యాపారులు మల్లవరపు జ్యోతి, కలకోటి సునీత, కట్టెపోగు సీమోను, బుల్లా రవి కుమార్‌లు తమ జీవనోపాధి సొంత టిఫిన్ బండిని అందజేయాలని నారా లోకేష్ కి అర్జీ రూపంలో విన్నవించుకున్నారు. పట్టణంలోని 13,26 వ వార్డులు మరియు టిడ్కో గృహసముదాయని చెందిన ఫాబ్రికేషన్ వర్క్ చేయు మదీనా షరీఫ్, షేక్ కరిముల్లా, చీదర్ల రమేష్ తమకు వెల్డింగ్ మెషిన్లు అందజేయాల్సిందిగా అర్జీ ఇచ్చారు. చిరు వ్యాపారుల జీవనోపాధి నిమిత్తం తెలుగుదేశంపార్టీ నాయకులైన మల్లవరపు జ్యోతి, కలకోటి సునీత, కట్టెపోగు సీమోను, బుల్లా రవికుమార్ జీవనోపాధి నిమిత్తం టిఫిన్ బండ్లను, మదీనా షరీఫ్, షేక్ కరిముల్లా, చీదర్ల రమేష్ వెల్డింగ్ మెషిన్ లను గురువారం సాయంత్రం బాప్టిస్ట్ పేటలో టీడీపీ నాయకులు అందజేశారు.

**లోకేష్ సహకారంతో షేక్ మహబున్నిసాకు బడ్డి కొట్టు అందజేత**

మంగళగిరి పట్టణం 30వ వార్డుకు చెందిన షేక్ మహబున్నిసా నిడమర్రు గేటు ప్రక్కన బడ్డీ కొట్టు పెట్టుకుని జీవనం సాగిసున్నారు. తన బడ్డీ పూర్తిగా పాడైపోవడంతో వ్యాపారం చేసుకోవడానికి బడ్డికొట్టు కావాలని నారా లోకేష్ కి అర్జీ రూపంలో విన్నవించుకున్నారు. షేక్ మహబున్నిసా జీవనోపాధి నిమిత్తం టీడీపీ నాయకులచే బడ్డీ కొట్టును నారా లోకేష్ అందజేయించారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ వ్యవహారాల సమన్వయకర్త నందం అబద్దయ్య, టీడీపీ రాష్ట్ర అధికారప్రతినిధి తమ్మిశెట్టి జానకిదేవి, గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, దామర్ల రాజు,పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు,పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, నియోజకవర్గ తెలుగుమహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి,నియోజకవర్గ టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మరావు,ని యోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పడవల మహేష్,ని యోజకవర్గ బీసీ సెల్ మీడియా కో ఆర్డినేటర్ బూదటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సహకరించాలి

- అళ్లగడ్డలో భూమా అఖిలప్రియ బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం



**ఆళ్లగడ్డ (చైతన్యరథం):** రాష్ట్రంలోని అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సహకరించాలని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ కోరారు. ఆళ్లగడ్డ మండలం క్రిష్ణపురం గ్రామంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రజావేదిక నిర్వహించి తెలుగుదేశంపార్టీ ప్రవేశపెట్టిన పథకాలను వివరించి అనంతరం ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. వైసీపీ ప్రభుత్వ పరిపాలనలో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో అవినీతి, అక్రమాలు పెరిగిపోయాయన్నారు. నియోజకవర్గ పరిధిలోని రోడ్లన్ని గుంతలతో నిండిపోయాయని దుయ్యబట్టారు. రాష్ట్రంలో శాంతిభద్రతల్ని అదుపులోకి తీసుకువచ్చేందుకు సీఎంగా చంద్రబాబునాయుడిని గెలిపించుకోవాలని కోరారు. తెలుగుదేశం, జనసేన కూటమిని ఆదరించి చంద్రబాబును తిరిగి ముఖ్యమంత్రిని చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణలో తగ్గిన పోలింగ్

## గత ఎన్నికల్లో పోల్చితే స్వల్పంగా తగ్గుదల - గతంలో 73 శాతం.. ఈసారి 70.60 శాతం

## మెదక్‌లో అత్యధికం...హైదరాబాద్‌లో అత్యల్పం

హైదరాబాద్: తెలంగాణా ఎన్నికల్లో పోలింగ్ చెదురు మోదుగు ఘటనలు మినహా మొత్తం మీద ప్రశాంతంగా జరిగింది. ఎన్నికల్లో 70.60 శాతం పోలింగ్ నమోదైనట్లు రాత్రి 11:00 గంటల ప్రాతంలో ఎన్నికల అధికారులు ప్రకటించారు. అదే 2018 ఎన్నికల్లో 73 శాతం పోలింగ్ జరిగింది. ఉదయం ఏడు గంటలకే పోలింగ్ ప్రారంభం కాగా ఓటర్లు చాలా మందకొడిగా పోలింగ్ స్టేషన్లకు రావడం ప్రారంభించారు. సాయంత్రానికి ఒక్కసారిగా పోలింగ్ పెరిగింది. అయితే పట్టణాల్లో ఓటర్లు పెద్దగా ఓటు వేసేందుకు ఆసక్తి చూపకపోగా..గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం పెద్ద ఎత్తున ఓటింగ్ జరిగింది. జిల్లాల వారీగా చూస్తే మెదక్ జిల్లాలో అత్యధికంగా 80.28 శాతం నమోదవ్వగా హైదరాబాద్‌లో అత్యల్పంగా హైదరాబాద్‌లో 39.97 శాతం ఓటింగ్ మాత్రమే నమోదైంది. స్వల్ప ఘటనలు మినహా తెలంగాణ అంతటా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.



99 ఏళ్ల వయసులో పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేసిన ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య

### ప్రముఖుల స్థానాల్లో పోలింగ్ ఇలా..

హేమాహేమీలు పోటీ చేసిన స్థానాల్లోనూ పోలింగ్ తక్కువగానే నమోదైంది. సిఎం పోటీ చేసిన రెండు స్థానాల్లోనూ చాలా తక్కువగా పోలింగ్ జరిగింది. సిఎం కేసిఆర్, రేవంత్‌రెడ్డి పోటీ చేసిన కామారెడ్డిలో 34.6 శాతం, సిఎం కేసిఆర్ పోటీ చేసిన గజ్వేల్‌లో 42.54 శాతం, రేవంత్ రెడ్డి పోటీ చేసిన కొడంగల్‌లో 43.2 శాతం, బండి సంజయ్ పోటీ చేసిన కరీంనగర్‌లో 38.9 శాతం, ఈటెల రాజేందర్ పోటీ చేసిన హుజురాబాద్‌లో 41.40 శాతం, సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క పోటీ చేసిన మధిరలో 40.67 శాతం మాత్రమే పోలింగ్ నమోదైంది. స్వల్ప ఘటనలు మినహా రాష్ట్ర వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా సాగింది. పోలింగ్ స్టేషన్‌కు పార్టీ కండువాతో వచ్చి ఓటు వేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే ఇంద్రకరణ్‌రెడ్డిపై కేసు నమోదైంది.



ఆక్సిజన్ సిలిండర్‌తో పోలింగ్ కేంద్రానికి వచ్చిన శేషయ్య

### ఆక్సిజన్ సిలిండర్‌తో పోలింగ్ కేంద్రానికి..

అనారోగ్యంతో బాధపడుతున్న రోగులు సైతం పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలికి చెందిన 15 ఏళ్ల శేషయ్య తీవ్రమైన లివర్ సిరోసిస్‌తో బాధపడుతున్నారు. ఆక్సిజన్ సిలిండర్‌తో ఆయన పోలింగ్ కేంద్రానికి వచ్చారు. గచ్చిబౌలిలోని జీపీఆర్‌ఏ క్వార్టర్స్‌లోని పోలింగ్ కేంద్రంలో శేషయ్య తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు వేయడం పౌరుడిగా తన బాధ్యతని చెప్పారు. 1966 నుంచి తాను తప్పకుండా ఓటు వేస్తున్నానని తెలిపారు. మరోవైపు ముషీరాబాద్ గాంధీనగర్‌లోని ఎస్బీఐ కాలనీకి చెందిన ఆస్తమా రోగి లక్ష్మీ శ్యాంసుందర్ కూడా ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఘంటసాల గ్రౌండ్‌లోని 83వ నంబర్ పోలింగ్ కేంద్రంలో ఆమె ఓటు వేశారు. విద్యానగర్‌లోని హిందీ మహా విద్యాలయలో ప్రముఖ విద్యావేత్త, మాజీ ఎమ్మెల్సీ చుక్కా రామయ్య ఓటు హక్కు వినియోగించుకున్నారు. 99 ఏళ్ల వయసులో ఆయన పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేసి అందరికీ స్ఫూర్తిగా నిలిచారు.



అస్వస్థతతోనే పోలింగ్‌కు వచ్చిన ఆస్తమా రోగి లక్ష్మీ శ్యాంసుందర్

# బర్రెలక్కకు ఎన్ని ఓట్లు వస్తాయని తేలాయంటే?

హైదరాబాద్: తెలంగాణలోని కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా కర్నె శిరీష అలియాస్ బర్రెలక్క పోటీ చేశారు. బర్రెలక్క భవితవ్యంపై ఎగ్జిట్ పోల్స్ ఏం చేప్తున్నాయి?. బర్రెలక్క గెలుస్తుందా అనే అంశంపై ఆరా మస్తాన్ సర్వే వివరాలను వెల్లడించింది. బర్రెలక్కకు 15 వేల ఓట్లు రావచ్చని ఆరా మస్తాన్ సర్వే పేర్కొంది. అయితే ఈమె గెలవకపోయినా గట్టి పోటీ ఇచ్చే ఛాన్స్ ఉందని స్పష్టం చేసింది. కాంగ్రెస్ అభ్యర్థి జూపల్లి కృష్ణారావు గెలిచే అవకాశం ఉందని ఆరా సర్వే వెల్లడించింది.

కర్నె శిరీష అలియాస్ బర్రెలక్క పెద్దకొత్తపల్లి మండలం మరికల్ గ్రామంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. మర్రికల్ గ్రామంలోని బూత్ నెంబర్ 12లో ఆమె ఓటు వేశారు. హైకోర్టు ఆదేశాలతో బర్రెలక్కకు ఈసీ సెక్యూరిటీ కూడా ఇచ్చింది. ఆ సెక్యూరిటీతోనే ఆమె పోలింగ్ కేంద్రం వద్దకు వచ్చి ఓటు వేశారు.అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఓటు వేసేందుకు అందరూ పోలింగ్ కేంద్రాలకు రావాలని కోరారు.

# ఎన్నికల్లో బీజేపీ తన శక్తిమేరకు సమర్ధవంతంగా పని చేసింది: కిషన్ రెడ్డి

**నాగార్జున సాగర్ వద్ద ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు డ్రామాలు ఆడాయని ఆగ్రహం**

హైదారావాద్: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ చాలా సమర్థవంతంగా పని చేసిందని, శక్తిమేరకు పని చేశామని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఈ అసెంబ్లీ ఎన్నికల్లో అనేక ప్రాంతాల్లో బీఆర్ఎస్ నేతలు ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారని ఆరోపించారు. ఇంత ఒత్తిడి ఉన్నప్పటికీ పార్టీ కార్యకర్తలు బీజేపీ గెలుపు కోసం ఎంతో కష్టపడ్డారని గుర్తు చేశారు. పార్టీ కోసం మొక్కవోని ధైర్యంతో పని చేసిన కార్యకర్తలం దరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. బీఆర్ఎస్ ఆగడాలను బీజేపీ శ్రేణులు సమర్థవంతంగా ఎదుర్కొన్నారని తెలిపారు. బీఆర్ఎస్ గత వారం రోజులుగా అనేక ప్రాంతాల్లో భౌతిక దాడులకు పాల్పడిందని ఆరోపించారు. బీఆర్ఎస్ ఎన్నికలకు ముందు సెంటిమెంట్‌ను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేసిందన్నారు. ఎప్పుడు లేని విధంగా దీక్షా దివస్ అంటూ డ్రామాలు ఆడారన్నారు. దీక్షా దివస్ పేరుతో నిబంధనలు ఉల్లంఘించారన్నారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించాయన్నారు. ఈ రెండు పార్టీలు కలిసి బీజేపీ శ్రేణులపై దాడి చేశాయని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో బీజేపీ చాలా సమర్థవంతంగా, మాకున్న శక్తిమేరకు పని చేశామని, మంచి ఫలితాలు వస్తాయని ఆశాభావంతో ఉన్నామన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటాపోటీగా డబ్బులు పంపిణీ చేశాయని ఆరోపించారు. యువత పెద్ద ఎత్తున బీజేపీకి మద్దతుగా నిలిచిందన్నారు. నాగార్జున సాగర్ వద్ద జరిగిన ఘటన సరికాదన్నారు. ఏపీలో అధికారంలో ఉన్న వైసీపీ, తెలంగాణలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ డ్రామాలు ఆడినట్లుగా కనిపిస్తోందన్నారు.

# షరా.. మామూలే!

## ఈ సారీ ఓటు వేసేందుకు ముందుకు రాని హైదరాబాద్ వాసులు

హైదరాబాద్: గతంలో మాదిరిగానే ఈ సారి కూడా హైదరాబాద్ వాసులు ఓటు వేసేందుకు ఆసక్తి చూపించలేదు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గురువారం పోలింగ్ హడావుడి కొనసాగగా.. మహా నగరవాసులు మాత్రం ఇళ్లకే పరిమితమ య్యారు. పల్లె, తాండాల వాసులు కొండలు, గుట్టలు, వాగులు, వంకలు దాటి మరీ ఉత్సాహంగా ఓటేసేందుకు వస్తే అన్ని రవాణా సౌకర్యాలు ఉన్న హైదరాబాద్ వాసులు మాత్రం సోమరితనంతో వ్యవహరించారు. రాష్ట్ర వ్యాప్తంగా అతి తక్కువ పోలింగ్ శాతం హైదరాబాద్‌లోనే నమోదు కావటం నగరంలోని విద్యావంతులు సిగ్గుపడాల్సిన విషయమే. పల్లె ప్రాంతాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు బారులు తీరారు. రూరల్ ఏరియాలో పోలింగ్ శాతం ఎక్కువగా నమోదయింది. కానీ.. హైదరాబాద్ నగరంలో మాత్రం తక్కువ పోలింగ్ నమోదయింది. మెగాస్టార్ చిరంజీవి, అల్లు అర్జున్ వంటి సినీ తారలతో పాటు ఇతర ప్రముఖులు బాధ్యతగా ఓటు వేస్తుంటే.. నగర ప్రజలు మాత్రం ఇళ్లనుండి బయటకు రాలేదు. నిజానికి.. ఓటు వేయడం ప్రతి ఒక్కరి బాధ్యత కాబట్టి.. అందరూ ఓటు హక్కు తప్పకుండా వినియోగించుకోవాలన్న ఉద్దేశంతో పోలింగ్ నాడు సెలవు ప్రకటించారు. అయినా సరే.. నగరవాసులు ఓటు వేసేందుకు ఆసక్తి చూపలేదు. పోలింగ్ కేంద్రాలతో పాటు రోడ్లన్నీ ఖాళీగానే ఉన్నాయి. నగరవాసులు ఇళ్లకే పరిమితం అయ్యారే తప్ప, పోలింగ్ బూత్‌లవైపు రాలేదు.

ఈ ఒక్కసారే కాదు.. గతంలోనూ హైదరాబాద్‌లో ఇలాంటి పరిస్థితులే వెలుగు చూశాయి. నగరవాసులు తమ ఓటు హక్కును పెద్దగా వినియోగించుకున్న దాఖలాలు లేవు. ఈసారి అలా జరగకుండా.. నగర ఓటర్లంతా బయటకు రావాలని ఈసీ పిలుపునిచ్చింది. ప్రత్యేకంగా సెలవు కూడా ఇచ్చింది. అయినప్పటికీ ఓటర్లు బయటకు రావడం లేదు. దీంతో.. పోలింగ్ వేళ నగర ప్రజలు ఇంటి నుంచి బయటకు రారని, ఓటు వేసేందుకు ఆసక్తి చూపరన్న ప్రచారానికి మరింత బలం చేకూరింది.

ప్రారంభం నుంచి హైదరాబాద్‌లో మందకొడిగానే పోలింగ్ సాగింది. ఉదయం 11 గంటలకు రాష్ట్ర వ్యాప్తంగా 20.64 శాతం పోలింగ్ నమోదవ్వగా..హైదరాబాద్‌లో అత్యల్పంగా 12.39 శాతం నమోదైంది. మద్యాహ్నం సమయానికి రాష్ట్ర వ్యాప్తంగా 36.68 శాతం పోలింగ్ నమోదవ్వగా హైదరాబాద్‌లో మాత్రం అన్ని జిల్లాల కంటే అత్యల్పంగా 20.79 శాతం మాత్రమే నమోదైంది. సాయంత్రం ఐదు గంటలకు పోలింగ్ ముగిసే సమయానికి హైదరాబాద్‌లో 40 శాతం మాత్రమే పోలింగ్ నమోదైంది. అదే 2018 ఎన్నికల్లో 50 శాతం ఓటింగ్ నమోదైంది. గత ఎన్నికల్లో పోల్చితే 10 శాతం పోలింగ్ తగ్గడం చాలా దారుణం. పోలింగ్ రోజు సెలవిచ్చినా...అందరూ ఓటు వేయాలని ప్రముఖులు,సెలబ్రిటీలు అప్పీలు చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. కాగా హైదరాబాద్ స్థానికులు, ఉత్తరాది ప్రజలు పెద్దగా ఓటింగ్‌కు రాలేదు. ఆంధ్రా సెటిలర్లు మాత్రం పెద్ద ఎత్తున ఓటింగ్‌కు వచ్చారు.

ఒకవైపు అక్షరాస్యత తక్కువగా ఉండే పల్లె ప్రాంతాల్లోని ప్రజలు ఎన్నికలను పండుగలా భావించి పెద్దఎత్తున పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్తుంటే.. ఓటు విలువ తెలిసిన నగర వాసులు మాత్రం ఇళ్లల్లో కూర్చొని కాలక్షేపం చేస్తున్నారు. అభివృద్ధి, అక్షరాస్యత, విలువల గురించి ఎన్నెన్నో ఉపన్యాసాలు ఇచ్చే నగరవాసులు.. ఇలాంటి అసలైన సమయాల్లో మాత్రం ఓటు హక్కుని వినియోగించుకోకపోవడం నిజంగా దారుణం. మార్పు గురించి సోషల్ మీడియా వేదికలపై రెచ్చిపోయి మాట్లాడే ఉన్నత విద్యావంతులు.. మార్పునకు అత్యంత కీలకమైన ఓటు హక్కు వినియోగించుకునేందుకు ముందుకు రాకపోతే మార్పు ఎలా సాధ్యమో ఆత్మపరిశీలన చేసుకోవాలి.

# దక్షిణాఫ్రికా పర్యటనకు జట్లను ప్రకటించిన బిసిసిఐ

ముంబయి: డిసెంబర్ 10 నుంచి భారత్ జట్టు దక్షిణాఫ్రికాలో పర్యటించనుంది. వన్డే ప్రపంచకప్ ముగిసిన తర్వాత టీమ్ ఇండియా చేపట్టనున్న తొలి విదేశీ పర్యటన ఇదే. దీనిలో భాగంగా మూడు టీక0లు, మూడు వన్డేలు ఆతిథ్య జట్టుతో ఆడనుంది. దీంతోపాటు రెండు టెస్టల్లోనూ తలపడనుంది. రోహిత్ శర్మ టీ20 కెప్టెన్సీ చేపడతాడా? లేదా? అనే ఉత్కంఠకు ముగింపు లభించింది. పరిమిత ఓవర్ల సిరీస్‌లకు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీకి బీసీసీఐ విశ్రాంతి ఇచ్చింది. టెస్టు సిరీస్‌కు రోహిత్... వన్డే సిరీస్‌కు కేఎల్ రాహుల్... టీశ0లకు సూర్యకుమార్ యాదవ్ నాయకత్వ బాధ్యతలు చేపడతారు. మూడు పార్మాట్లకు ముగ్గురిని కెప్టెన్లుగా నియమించడం గమనార్హం.

**జట్లు ఇవే:**

**టీ20లకు:** యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, రుతురాజ్ గైక్వాడ్, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), తిలక్ వర్మ, రింకు సింగ్, శ్రేయస్ అయ్యర్, జితేశ్ శర్మ (వికెట్ కీపర్), రవీంద్ర జడేజా (వైస్ కెప్టెన్), వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, అర్ష్‌దీప్ సింగ్, సిరాజ్, ముకేశ్ కుమార్, దీపక్ చాహర్, కుల్‌దీప్ యాదవ్

**వన్డేలకు:** రుతురాజ్ గైక్వాడ్, సాయి సుదర్శన్, తిలక్ వర్మ, రజత్ పటీదార్, రింకు సింగ్, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహల్ (కెప్టెన్/వికెట్ కీపర్), సంజూ శాంసన్ (వికెట్ కీపర్), అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, కుల్‌దీప్ యాదవ్, యుజ్వేంద్ర చాహల్, ముకేశ్ కుమార్, అవేశ్ ఖాన్, అర్డ్‌దీప్ సింగ్, దీపక్ చాహర్

**టెస్టులకు:** రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, రుతురాజ్ గైక్వాడ్, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్, సిరాజ్, షమీ (ఫిట్‌నెస్ నిరూపించుకుంటే), బుమ్రా (వైస్ కెప్టెన్), ప్రసిధ్ కృష్ణ

### భారత్-దక్షిణాఫ్రికా సిరీస్ షెడ్యూల్

| | |
|---|---|
| డిసెంబర్ 10న తొలి టీ20 | డిసెంబర్ 17న తొలి వన్డే |
| డిసెంబర్ 12న రెండో టీ70 | డిసెంబర్ 19న రెండో వన్డే |
| డిసెంబర్ 14న మూడో టీ20 | డిసెంబర్ 21న మూడో వన్డే |

డిసెంబర్ 26 నుంచి డిసెంబర్ 30 వరకు తొలి టెస్టు

జనవరి 3 నుంచి జనవరి 7 వరకు రెండో టెస్టు

# ఎనిమిది బిల్లులపై నిర్ణయం తీసుకోవడానికి రెండేళ్లు పట్టిందా?

## కేరళ గవర్నర్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం



**న్యూఢిల్లీ:** కేవలం ఎనిమిది బిల్లులపై నిర్ణయం తీసుకునేందుకు రెండేళ్ల సమయం కూడా సరిపోలేదా..? కేరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ అసలు ఏం చేస్తున్నారంటూ సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. శాసన సభ ఆమోదించిన ఎనిమిది బిల్లులపై గవర్నర్ ఏ నిర్ణయమూ తీసుకోకుండా తొక్కి పెడుతున్నారంటూ ఆ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. బుధవారం ఆ పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవీ చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం గవర్నర్ తీరుపై అసహనం వ్యక్తం చేసింది. బిల్లులను ఎందుకు తొక్కిపెడుతున్నారంటూ సూటి ప్రశ్నలను సంధించింది.

కేరళ సర్కారు ఎనిమిది బిల్లులను అసెంబ్లీలో ఆమోదించి గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ పరిశీలనకు పంపించింది. అయితే ఆ ఎనిమిది బిల్లులపై ఏ నిర్ణయమూ తీసుకోకుండా ఆయన వాటిని పెండింగ్‌లోనే ఉంచారు. బిల్లులను ఆమోదించడం కానీ.. వాటిని రాష్ట్రపతి పరిశీలనకు పంపించడం కానీ చేయలేదు. అలా అని ఆ బిల్లులను తిరస్కరిస్తూ కూడా ప్రభుత్వానికి తిప్పి పంపలేదు. గవర్నర్ పరిశీలనలో ఉన్నాయంటూ ఆ ఎనిమిది బిల్లులపై నిర్ణయంపై తాత్సారం చేస్తూ వస్తున్నారు. దీంతో గవర్నర్ తీరు సరిగా లేదంటూ.. ప్రభుత్వాన్ని కావాలనే ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ కేరళ రాష్ట్ర సర్కారు సుప్రీంకోర్టు మెట్లెక్కింది. రెండేళ్లవుతున్నా ఎనిమిది బిల్లులపై గవర్నర్ ఏ నిర్ణయమూ తీసుకోవడం లేదంటూ ఓ పిటిషన్‌ను దాఖలు చేసింది. బుధవారం ఆ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవీ చంద్రచూడ్ నేతృత్వంలోనే ధర్మాసనం విచారణ చేపట్టింది. ప్రభుత్వం పంపించిన బిల్లులను ఎందుకు తొక్కి పెడుతున్నారంటూ గవర్నర్ తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. గవర్నర్ రెండేళ్లుగా ఏం చేస్తున్నారంటూ ప్రశ్నించింది. అయితే గవర్నర్ కార్యాలయం తరపున అటార్నీ జనరల్ ఆర్ వెంకట రమణి వాదిస్తూ.. కేరళ ప్రభుత్వం చేస్తున్న వాదన పూర్తి అవాస్తవమంటూ సుప్రీంకోర్టుకు తెలిపారు. 'మొత్తం 8 బిల్లులు గవర్నర్ వద్దకు వచ్చాయి. వాటిల్లో ఏడు బిల్లులను రాష్ట్రపతి పరిశీలన కోసం రిజర్వులో ఉంచారు. మరో బిల్లుకు గవర్నర్ ఆమోదం కూడా తెలిపారు..' అంటూ అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి తెలిపారు. అయితే.. గవర్నర్ తరపు న్యాయవాది వాదనలను నోట్ చేసుకున్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి.. మరి రెండేళ్లుగా ఆ బిల్లులతో గవర్నర్ ఏం చేస్తున్నారంటూ మరోసారి ప్రశ్నించారు. రాజ్యాంగబద్ధమైన పోస్టుల్లో ఉన్నవారు.. రాజ్యాంగానికి, ప్రజలకు జవాబుదారీగా ఉండాలని ఈ సందర్భంగా సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. అదే సమయంలో.. ప్రభుత్వం పంపించిన బిల్లులను గవర్నర్ ఎన్నాళ్లలోగా రాష్ట్రపతి పరిశీలనకు పంపించాలన్నది కూడా మార్గదర్శకాలను రూపొందించాల్సిన అవసరం ఉందంటూ కేరళ రాష్ట్ర ప్రభుత్వం తరపున వాదిస్తున్న సీనియర్ న్యాయవాది కేకే వేణుగోపాల్ సుప్రీంకోర్టును కోరారు. ఆయన వాదనలతో ఏకీభవించిన సుప్రీం ధర్మాసనం.. ఈ అంశంపై మార్గదర్శకాలను రూపొందించే విషయాన్ని పరిశీలిస్తామని వ్యాఖ్యానించింది.

**ఇరు పక్షాల వాదనలను విన్న సుప్రీంకోర్టు..** విచారణను మాత్రం పెండింగ్‌లోనే ఉంచింది. రాష్ట్ర ప్రభుత్వం, గవర్నర్ వ్యవస్థ మధ్య ఇదొక సజీవ సమస్య అంటూ సుప్రీం వ్యాఖ్యానించడం గమనార్హం. ఇదే సమయంలో కేరళ గవర్నర్‌కు సుప్రీంకోర్టు కొన్ని కీలక సూచనలను చేసింది. బిల్లులను తొక్కిపెట్టడం సమంజసం కాదంటూనే.. ఆ బిల్లుల విషయంలో ఏమైనా సందేహాలు ఉంటే ముఖ్యమంత్రి పినరయి విజయన్, ఆ బిల్లుల తాలూకా మంత్రులతో గవర్నర్ చర్చించాలని సూచించింది. బిల్లుల విషయంలో రాజకీయ వివేకంతో గవర్నర్ నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నామంటూ సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది.

# భారత నౌకాదళం చేతికి మూడు అత్యాధునిక యుద్ధ నౌకలు



**ఢిల్లీ :** భారత నౌకాదళం చేతికి యాంటీ సబ్‌మెరైన్ వార్ఫేర్‌లో ఉపయోగించే అత్యాధునిక యుద్ధ నౌకలు అందాయి. కొచ్చి షిప్‌యార్డ్‌లో నిర్మిస్తున్న మొత్తం ఎనిమిది నౌకల్లో భాగంగా తయారైన మూడు షిప్‌లను నేడు ప్రారంభించారు. ఈ నౌకలకు ఐఎన్‌ఎస్ మహె, ఐఎన్‌ఎస్ మల్వాన్, ఐఎన్‌ఎస్ మాంగ్రోల్ అని పేర్లు పెట్టారు. వైస్ చీఫ్ ఆఫ్ నేవల్ స్టాఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ జె సింగ్, స్ట్రాటజిక్ ఫోర్స్ కమాండ్ అధిపతి సురాజ్ బెర్రీ, ఇండియన్ నేవల్ అకాడమీ కమాండంట్ పునీత్ భల్ సతీసమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్ అడ్మిరల్ సంజయ్ జె సింగ్ మాట్లాడుతూ... భారత్‌కు అద్భుతమైన నౌకానిర్మాణ వ్యవస్థ ఉందని పేర్కొన్నారు. మొత్తం ఎనిమిది మహె ఏఎస్‌డబ్ల్యూ నౌకలను నిర్మించేందుకు 2019లో కొచ్చిన్ షిప్‌యార్డ్ భారత ప్రభుత్వంతో ఒప్పందం చేసుకొంది. ఈ నౌకలు ఇప్పటికే నేవీలో ఉన్న అభయ్ శ్రేణి ఏఎస్‌డబ్ల్యూ కార్వెట్టీల స్థానాన్ని భర్తీ చేయనున్నాయి. ఈ కొత్త నౌకలు తీరప్రాంతాల్లో యాంటీ సబ్‌మెరైన్ ఆపరేషన్లు, సముద్రంలో మందుపాతరలను పర్చడం, నిఘా కార్యక్రమాలు చేపట్టనున్నాయి. ఈ నౌకల్లో తేలికపాటి టోర్పెడోలు, యాంటీ సబ్‌మెరైన్ వార్ఫేర్‌లో వినియోగించే రాకెట్లు, మైన్స్, 30 ఎంఎం గన్స్, 12.7ఎంఎం స్టెబిలైజ్డ్ రిమోట్ కంట్రోల్ గన్స్ ఉన్నాయి. ప్రతి నౌక 78 మీటర్ల పొడవు, 11.88 మీటర్ల వెడల్పుతో 896 టన్నుల బరువు ఉన్నాయి. ఇవి సముద్ర జలాల్లో అత్యధికంగా గంటకు 45 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలవు. ఒక్కసారి ప్రయాణం ప్రారంభిస్తే. 1800 నాటికల్ మైళ్లు వెళ్లగలవు. ఈ నౌకల్లో దేశీయంగా తయారు చేసిన సోనార్లు, సముద్రగర్భ నిఘా పరికరాలు ఉంటాయి. ఈ నౌకలో 51 మంది సిబ్బంది ఉంటారు. ఇక షిప్‌యార్డ్ సీఎండీ మధు మాట్లాడుతూ కరోనా మహమ్మారి వంటి సమస్యలను ఎదుర్కొన్నా. విదేశీ మారకద్రవ్య, ఉక్రెయిన్ యుద్ధ సమస్యలున్నా... ఈ నౌకలను తాము నిర్ణీత ధరకే అందజేశామని పేర్కొన్నారు.


### 97 తేజస్ యుద్ధ విమానాల

# కొనుగోలుకు పచ్చజెండా



**ఢిల్లీ:** సాయుధ బలగాలను మరింత బలోపేతం చేసే దిశగా కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. 97 'తేజస్' తేలికపాటి యుద్ధవిమానాలు, 156 ప్రచండ్ హెలికాప్టర్ల కొనుగోలుకు పచ్చజెండా ఊపింది. దీంతోపాటు వాయుసేనకు చెందిన 84 'సుఖోయ్-80' యుద్ధవిమానాల అభివృద్ధి ప్రణాళికకూ ప్రాథమిక ఆమోదం తెలిపింది. రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో సమావేశమైన డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ ఈ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఆయా ఒప్పందాల విలువ దాదాపు రూ.1.6 లక్షల కోట్లుగా ఉంటుందని అంచనా. తేజస్ 'మార్క్ 1-ఏ' యుద్ధ విమానాలను వాయుసేన కోసం, హెలికాప్టర్లను వాయు సేనతోపాటు ఆర్మీ అవసరాలకు కొనుగోలు చేయనున్నట్లు సమాచారం. 'తేజస్' తేలికపాటి యుద్ధవిమానాన్ని స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించారు. హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ దీన్ని రూపొందించింది. యాక్టివ్ ఎలక్ట్రానిక్- స్కాన్డ్ అర్రే రాడార్, ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ సూట్ తదితర సామర్థ్యాలు దీని సొంతం. ప్రచండ్‌నూ హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ రూపొందించింది. ఈ హెలికాప్టర్ల మొదటి బ్యాచ్‌ను గత సంవత్సరం వాయుసేన, సైన్యంలోకి చేర్చారు. 21 వేల అడుగుల ఎత్తులోనూ సేవలు అందించగలదు. సియాచిన్, లద్దాఖ్, అరుణాచల్ ప్రదేశ్‌లోని ఎత్తైన ప్రాంతాల్లోనూ మోహరించేలా దీన్ని రూపొందించారు. ఇదిలా ఉండగా... ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇటీవల కర్ణాటక పర్యటన సందర్భంగా తేలికపాటి యుద్ధ విమానం 'తేజస్'లో విహరించిన విషయం తెలిసిందే..

# హరిత వర్ణంలోకి మారుతున్న తాజ్ మహల్



**ఢిల్లీ :** ప్రపంచపు ఏడు వింతల్లో ఒకటిగా ఉన్న తాజ్ మహల్.. ఈ పాలరాతి కట్టడం తెలుపు వర్ణంలో మెరిసిపోతూ చూసేవారి కనుచూపును తిప్పుకోలేనంతగా సుందరంగా మిరుమిట్లు గొలుపుతూ ఉంటుంది..షాజహాన్ ముంతాజ్ పై ఉన్న ప్రేమకు గుర్తుగా షాజహాన్ నిర్మించాడు. ఈ ప్రేమ కట్టడం రంగు మారు తోంది. తెలుపు వర్ణం కాస్తా ఆకుపచ్చ రంగులోకి మారుతుండటం ఆందోళనకు గురిచేస్తున్నది. అయితే తాజ్ మహల్ హరిత రూపును సంతరించుకోవడం ఇదే మొదటిసారి కాకపోయినా నవంబర్ మాసంలో హరిత వర్ణంలోకి మారుతుండటంపై పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**పురావస్తు శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం..** తాజ్ మహల్‌లోని యమునా నది తీరం వైపునకు ఉన్న కొంత కట్టడం ఆకుపచ్చగా మారుతోంది. ఇది 2015 నుంచి ప్రతి ఏడాది జరుగుతున్న ప్రక్రియనే. అయితే యేటా మాత్రం జూన్‌లో ఒకసారి ఇలా జరిగాక మళ్లీ శీతాకాలం మొదలయ్యాక ఇలా అవుతుండటానికి గల ఆందోళనకు గురిచేస్తున్నది అని ఆగ్రా సర్కిల్‌కు చెందిన సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్టు రాజ్ కుమార్ తెలిపారు.

**ఎందుకిలా..?**

తాజ్ మహల్ గోడలు ఇలా రంగు మారడానికి కారణం ఒక కీటకం అని ఓ అధ్యయనంలో తేలింది. గోయెల్డిచిరోనోమస్ అనే ఓ పురుగు దీనికి ప్రధాన కారణమని 2016లో ఆగ్రాకు చెందిన సెయింట్ జాన్స్ కాలేజ్, స్కూల్ ఆఫ్ ఎనటామోలాజీ విభాగంలో పనిచేసే డాక్టర్ గిరీష్ మహేశ్వరి తేల్చి చెప్పారు. గోయెల్డిచిరోనోమస్ యమునా నదిలో ఉండే నాచును తిని తాజ్ మహల్ గోడలపై అది విసర్జిస్తాయి. వాటి శరీరంలో ఉండే క్లోరోఫిల్ వల్ల అవి పాలరాయిపై ఆకుపచ్చ మరకలా కనిపిస్తుంది.. అని తన నివేదికలో వెల్లడించింది. ఈ కీటకాలకు తెల్లని పాలరాయికి ఆకర్షితమయ్యే గుణం ఉందని ఆమె తన నివేదికలో పేర్కొన్నారు. అయితే సాధారణంగా గడిచిన ఏడేనిమిదేండ్లుగా ఇవి జూన్-జులైలో జరుగుతుండగా ఇప్పుడు నవంబర్‌లో తాజ్ మహల్ రంగు మారుతుండటం ఆందోళనకు గురిచేస్తున్నది.

## జెఈఈ మెయిన్స్ దరఖాస్తుల గడువు పొడిగింపు



**ఢిల్లీ:** దేశంలోని ప్రఖ్యాత విద్యా సంస్థల్లో ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే జేఈఈ మెయిన్-2024 ఆన్‌లైన్ దరఖాస్తుల కు ఎన్‌టీఏ గడువు పొడిగించింది. జనవరిలో జరిగే జేఈఈ మెయిన్ తొలి విడత పరీక్షకు దరఖాస్తుల తుది గడువు గురువారంతో ముగియ డంతో... ఆ గడువును డిసెంబర్ 4 రాత్రి 8గంటల వరకు పొడిగించింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. అలాగే, అదే రోజు రాత్రి 11.50గంటల వరకు ఫీజు చెల్లించవచ్చని తెలిపింది. దరఖాస్తుల్లో ఏవైనా సవరణలు చేయాల్సి వస్తే డిసెంబర్ 6 నుంచి 8వరకు అవకాశం కల్పించింది. జెఈఈ మెయిన్స్ సెషన్-1 పరీక్షలు జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1 మధ్య తేదీల్లో జరుగుతాయని ఇది వరకే ఎన్‌టిఏ పకటించిన విషయం తెలిసిందే. ఈసారి దేశవ్యాప్తంగా దాదాపు 8.50 లక్షల మంది విద్యార్థులు దరఖాస్తు చేయవచ్చని అంచనా. తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 1.50 లక్షల మంది దరఖాస్తు చేసే అవకాశం ఉంది.

# అమెరికా దౌత్యవేత్త హెన్రీ కిసింజర్ కన్నుమూత



అమెరికా విదేశాంగ విధానాన్ని తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించిన ప్రముఖ దౌత్యవేత్త హెన్రీ కిసింజర్(100) కన్నుమూశారు. నోబెల్ శాంతి బహుమతి గ్రహీత అయిన ఆయన అమెరికాకు రెండు పర్యాయాలు విదేశాంగ మంత్రిగా పనిచేశారు. అధ్యక్షులు రిచర్డ్ నిక్సన్, జెరాల్డ్ ఫోర్డ్ హయాంలో ఆయన ఈ శాఖ బాధ్యతను నిర్వర్తించారు. కనెక్టికట్లోని నివాసంలో బుధవారం ఆయన తుదిశ్వాస విడిచినట్లు 'కిసింజర్ అసోసియేట్స్' ప్రకటించింది. 1923 మే 7న జర్మనీలో కిసింజర్ జన్మించారు. 1938లో ఆయన కుటుంబం అమెరికాకు వలస వెళ్లింది. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో అమెరికా సైన్యంలో సేవలు అందించారు. హార్వర్డ్ నుంచి పట్టా పొందిన ఆయన అదే యూనివర్శిటీలో 17 ఏళ్ల పాటు ప్రొఫెసర్గా పనిచేశారు. ఆ సమయంలోనే ఆయన ప్రభుత్వ ఏజెన్సీలకు కన్సల్టెంట్గా కూడా వ్యవహరించారు. వియత్నాంలో విదేశాంగ శాఖకు మధ్యవర్తిగా సేవలు అందించారు.

**భారత్-అమెరికా బంధాన్ని కోరుకున్న కిసింజర్**

వాషింగ్టన్: అమెరికా దౌత్యవిధానాలపై చెరగని ముద్రవేసిన హెన్రీ కిసింజర్. గత దశాబ్దకాలంగా భారత్–అమెరికా బంధం బలోపేతం కావాలని కోరుకున్నారు. మోదీ నాయకత్వంలోని భారత్తో సంబంధాలను సమర్ధించారు. ఈ మేరకు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఆ క్రమంలోనే తన ఆరోగ్యం సరిగా లేకపోయినా... ఈ ఏడాది జూన్లో అమెరికాలో ఉన్న ప్రధాని మోదీ ప్రసంగం వినేందుకు వాషింగ్టన్ వచ్చారు. ఈ ఏడాది జూన్లో మోదీ అమెరికాలో పర్యటించిన సంగతి తెలిసిందే. అప్పుడు ఆయనకు విశేష ఆదరణ లభించింది. ఆ సందర్భంగా మోదీ ప్రసంగం వినేందుకు కిసింజర్ వచ్చారు. అప్పటికే ఆయన అనారోగ్యంతో ఉండటంతో వీల్ ఛైర్లో మోదీ సభకు హాజరయ్యారు. ఆ పరిస్థితుల్లో కూడా ప్రసంగాన్ని ఓపిగ్గా విన్న ఆయన కొద్దిసేపు మోదీతో సంభాషించారు. గతంలో తన విధానాలతో పాకిస్థాన్కు అనుకూలంగా వ్యవహరించిన కిసింజర్ భారత్ను తీవ్రస్థాయిలో విమర్శించినట్లు వార్తలు వచ్చాయి. తదనంతర కాలంలో తనతీరుపై పశ్చాత్తాపపడ్డట్లు చెప్పారు.

**దౌత్యవేత్తకు చైనా నివాళి**

1910ల్లో ప్రచ్ఛన్న యుద్ధం వేళ సోవియట్ యూనియన్కు వ్యతిరేకంగా చైనా, అమెరికా మధ్య స్నేహం కుదిర్చిన హెన్రీ కిసింజర్కు చైనా నివాళి సమర్పించింది. ఈ అమెరికా దౌత్యవేత్త తమ రెండు దేశాల బంధానికి ప్రత్యక్ష సాక్షి అని, చిరకాల మిత్రుడు అని కొనియాడింది. "మా రెండు దేశాలతో పాటు ఈ ప్రపంచానికి కిసింజర్ మరణం తీరని లోటు. చైనా–అమెరికా బంధం కోసం ఆయన చేసిన సేవలు చరిత్ర గుర్తుంచుకుంటుంది. ఒక చిరకాల స్నేహితుడిగా చైనా ప్రజల హృదయాల్లో ఆయన సజీవంగా ఉంటారు. కిసింజర్కు మా దేశంతో గొప్ప అనుబంధం ఉంది. ఆయన మా నాయకులతో ఎన్నో సమామేల్లో పాల్గొన్నారు' అని చైనా వ్యాఖ్యానించింది. మళ్లీ కొన్నేళ్లుగా చైనా–అమెరికా మధ్య బంధం తీవ్ర ఒడుదొడుకులకు లోనవుతోంది. ఈ నేపథ్యంలో ఈ కురువృద్ధుడు కొద్దినెలల క్రితం ఆ దేశం వెళ్లి.. అధ్యక్షుడు జిన్పింగ్తో భేటీ కావడం చర్చనీయాంశమైంది. అప్పుడు ఆయన్ను డ్రాగన్ ఘనంగా స్వాగతించింది. కిసింజర్ మొత్తంగా 100 సార్లకు పైగా చైనాలో పర్యటించారు.

# పాకిస్థాన్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్కు భారీ ఊరట



ఎన్నికల ముందు పాకిస్థాన్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్కు భారీ ఊరట లభించింది. 2018లో అవినీతి కేసుల్లో ఆయనను నిర్దోషిగా పేర్కొం టూ ఇస్లామాబాద్ హైకోర్టు బుధవారం తీర్పు వెలువరిం చింది. అవెన్ ఫీల్డ్ స్థిరాస్తుల కేసులో 10 ఏళ్ల జైలు శిక్ష విధించిన న్యాయస్థానం, అల్ అజీజియా ఉక్కు పరిశ్రమ కేసులో ఏడేళ్ల జైలు శిక్ష విధించింది. అయితే, అనారో గ్యానికి చికిత్స చేయించుకోవా లంటూ 2019లో లండన్ వెళ్లిన నవాజ్ షరీఫ్ అక్కడే ఉండిపోయారు. నాలుగేళ్ల పాటు లండన్లో ప్రవాసం గడిపిన ఆయన స్వయం ప్రకటిత ప్రవాసం నుంచి ఇటీవలే బయటికి వచ్చారు. అక్టోబరులో పాక్ గడ్డపై అడుగు పెట్టారు. త్వరలో పాకిస్థాన్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆయన రాక ప్రాధాన్యం సంతరించుకుంది. షరీఫ్ తిరిగి రావ డంతో ఆయన సొంత పార్టీ పాకిస్థాన్ ముస్లిం లీగ్–నవాజ్ (పీఎంఎల్–ఎన్)లో ఉత్సాహం వెల్లివిరు స్తోంది. ఇప్పుడు కోర్టు ఆయనకు క్లీన్ చిట్ ఇవ్వడంతో పీఎంఎల్–ఎన్ నేతలు, కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు.

# ఎక్స్ అడ్వర్టైజర్లపై ఎలన్ మస్క్ మండిపాటు..

'ఎక్స్'పై వాణిజ్య ప్రకటనలను నిలిపివేసిన కంపెనీలపై ఎలాన్ మస్క్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తాను చేసిన కొన్ని వ్యాఖ్యలను సాకుగా చూపించి బెదిరింపులకు పాల్పడుతున్నారని.. అలాంటి వారి ప్రకటనలు తమకు అవసరం లేదని.. వెళ్లానుకునేవారు వెళ్లొచ్చని కఠినంగా వ్యాఖ్యానించారు. తాజాగా 'ఎక్స్'లో ఓ యూదు వ్యతిరేక పోస్టుకు మద్దతునిచ్చినందుకు మస్క్ క్షమాపణలు చెప్పారు. న్యూయార్క్ టైమ్స్ డీల్బుక్ సమ్మిట్లో బుధవారం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తాను ఇప్పటి వరకు చేసిన మెసేజ్లలో ఇదే అత్యంత దారుణమైన పోస్ట్ అని తెలిపారు. 'ఎక్స్' నుంచి వాణిజ్య ప్రకటనలను ఉపసంహరించుకోవాలని చూస్తున్న వారికి ఇది ఆయుధంగా మారిందని పేర్కొన్నారు.

ఇజ్రాయెల్–హమాస్ యుద్ధం నేపథ్యంలో 'గ్రేట్ రీప్లేస్మెంట్ పేరిట సామాజిక మాధ్యమాల్లో ఓ యూదు వ్యతిరేక ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. వామపక్షవాదులు, యూదులు కలిసి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న శ్వేతజాతి వ్యతిరేక ఉద్యమాన్ని నడుపుతున్నారన్నది 'గ్రేట్ రీప్లేస్మెంట్ సారాంశం. దీన్ని ఆధారం చేసుకొని ఇటీవల ఓ వ్యక్తి 'ఎక్స్'లో యూదు వ్యతిరేక పోస్ట్ చేశారు. దీనికి మస్క్ మద్దతు తెలిపారు.



నాటి నుంచి మస్క్పై తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే రెండు రోజుల క్రితం ఇజ్రాయెల్లో ఆయన పర్యటించారు. ఆ దేశ ప్రధాని నెతన్యాహుతో చర్చలు జరిపారు. హమాస్ చేతిలో బందీలుగా ఉన్నవారి కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. యూదు విద్వేష భావజాలానికి తాను వ్యతిరేకమని స్పష్టం చేశారు. మస్క్ చేసిన ఈ పోస్ట్ తర్వాతే వాల్ట్ డిస్నీ, వార్నర్ బ్రదర్స్ డిస్కవరీ, ఎన్బీసీయూనివర్సల్ వంటి కంపెనీలు ఎక్స్లో వాణిజ్య ప్రకటనలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించాయి.

# ఎయిర్ ఇండియా విమానం సీలింగ్లో నుంచి వాటర్ లీక్..

## ఇబ్బంది పడ్డ ప్రయాణికులు



ఎయిర్ ఇండియా ఫ్లైట్లో నీరు లీక్ అవడంతో ప్రయాణికులు ఆందోళన చెందారు. విమానంలో ఓవర్ హెడ్ బిన్స్ నుండి ప్రయాణికుల సీట్లపైకి నీరు కారుతున్న వీడియో ఇంటర్నెట్లో వైరల్ అవుతోంది. కొంతమంది సోషల్ మీడియాలో షేర్ చేయడంతో ఈ ఘటనపై నెటిజన్లు కారణం మేంటని ప్రశ్నించారు.

@baldwhiner అనే ట్విట్టర్ యూజర్ విమానంలోని ఓవర్ హెడ్ బిన్స్ నుండి నీరు లీక్ అవుతున్న వీడియోను షేర్ చేసారు. వీడియోలో ప్రయాణికుల సీట్లు తడిసిపోయినట్లు కనిపించింది. 'ఎయిర్ ఇండియా.. మాతో ప్రయాణించండి.. ఇది ప్రయాణం కాదు.. మునిగిపోతున్న అనుభూతి' అనే వ్యంగ్యమైన శీర్షికతో షేర్ చేసిన ఈ వీడియో క్షణాల్లో వైరల్ అయ్యింది. ఈ ఘటనపై వినియోగదారులు స్పందించారు. కానీ నీటి లీకేజీకి కారణం మాత్రం గుర్తించలేకపోయారు.

ఢిల్లీ నుండి లండన్లోని గ్యాటిక్ విమానాశ్రయానికి వెళ్తున్న ఎయిర్ ఇండియా బోయింగ్ B787 డ్రీమ్ లైనర్లో ఈ ఘటన జరిగినట్లు జర్నలిస్టు మాధురి అద్నాల్ పేర్కొన్నారు. విమాన వివరాలు ధృవీకరించబడనప్పటికీ 'ఏదైనా ఎయిర్ లైన్లో ఇలా ఎప్పుడైనా జరిగిందా' అంటూ పలువురు ప్రశ్నలు లేవనెత్తారు. 'ఇది సాంకేతిక లోపం అయి ఉండొచ్చు.. ఎయిర్ లైన్ పరువు తీసేలా వీడియోను ప్రచారం చేసే అబ్బాయిల కంటే ప్రయాణీకులు చాలా సౌకర్యంగా ఉన్నట్లు అనిపిస్తోంది' అంటూ కామెంట్లు పెట్టారు. సోషల్ మీడియా పోస్టులపై ఎయిర్ ఇండియా ఇంకా స్పందించలేదు.

# జెరూసలెంలో కాల్పులు..

## ముగ్గురు మృతి, 16 మందికి గాయాలు



జెరూసలెం ప్రవేశ ద్వారం వద్ద గురువారం ఉదయం రద్దీ సమయంలో బస్ స్టాప్ వద్ద జరిగిన ఈ దాడిలో ముగ్గురు మృతి.. మరో 16 మంది గాయపడ్డారని పోలీసుల తెలిపారు.

ఈ దాడి జరుగుతున్న సమయంలో.. విధులు ముగించుకొని వెళుతున్న ఇద్దరు సైనికులు, ఆయుధం ఉన్న ఓ పౌరుడు ఈ ఉగ్రవాదులపై ఎదురుదాడికి దిగారు. ఈ ఘటనలో ఆ ఇద్దరు ఉగ్రవాదులు కూడా మరణించారు. దాడి చేసిన ఇద్దరు ఆక్రమిత తూర్పు జెరూసలేంకు చెందిన సోదరులు మురాద్ నిమ్ర్ (38), ఇబ్రహీం నిమ్ర్ (30) అని ఇజ్రాయెల్ మీడియా పేర్కొంది. వీరి నుంచి ఎం–16 రైఫిల్, హ్యాండ్ గన్ స్వాదీనం చేసుకోగా.. వాహనంలో భారీగా మందుగుండు సామగ్రి ఉన్నట్లు గుర్తించారు. ఈ కాల్పుల్లో 16 మంది గాయపడ్డారని పోలీసులు తెలిపారు. తీవ్రంగా గాయపడిన ఎనిమిది మంది బాధితులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించినట్లు ఇజ్రాయెల్ అంబులెన్స్ సర్వీస్ తెలిపింది.

# ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన నగరాలు..



# సింగపూర్, జ్యూరిచ్



ఈ ఏడాది ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన నగరాలుగా సింగపూర్, జ్యూరిచ్ నిలిచాయని 'ఎకానమిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్' తెలిపింది. జూరిచ్ ఆరో స్థానం నుంచి ఎగబాకి సింగపూర్ సరసన చేరినట్లు పేర్కొంది. గత ఏడాది సింగపూర్తో పాటు తొలిస్థానంలో నిలిచిన న్యూయార్క్ ఈసారి మూడోస్థానానికి దిగజారింది. నిత్యావసర సరకులు, గృహోపకరణాలు, కొన్ని రకాల సేవల ధరలు పెరిగిన నేపథ్యంలోనే జూరిచ్ మళ్లీ ఖరీదైన నగరంగా మారిందని పేర్కొంది.

**ఈఐయూ నివేదికలోని కీలకాంశాలు..**

◆ అత్యంత ఖరీదైన తొలి పది నగరాల జాబితాలో ఆసియా నుంచి సింగపూర్, హాంకాంగ్, ఐరోపా నుంచి జూరిచ్, జెనీవా, ప్యారిస్, కోపెన్హాగెన్, అమెరికా నుంచి న్యూయార్క్, లాస్ఏంజెలస్, శాన్ఫ్రాన్సిస్కో, ఇజ్రాయెల్ లోని టెల్ అవీవ్ ఉన్నాయి. అయితే, ఈ సర్వేను ఇజ్రాయెల్– హమాస్ యుద్ధానికి ముందు. నిర్వహించినట్లు ఈఐయూ తెలిపింది.

◆ వార్షిక ప్రాతిపదికన ప్రపంచవ్యాప్తంగా ధరలు సగటున 7.4 శాతం చొప్పున పెరిగాయని నివేదిక తెలిపింది. క్రితం ఏడాది నమోదైన 8.1 శాతంతో పోలిస్తే తగ్గినప్పటికీ.. 2017– 21 మధ్య కాలంతో పోలిస్తే మాత్రం ధరలు ఇంకా ఎగువ స్థాయిలోనే ఉన్నాయని తెలిపింది.

◆ జాబితాలో అమెరికాకు చెందిన మూడు నగరాలు ఉన్నప్పటికీ.. ఉత్తర అమెరికాలోని నగరాల్లో సగటు నివాస ఖరీదు తగ్గిందని పేర్కొంది.

◆ పశ్చిమ ఐరోపా నగరాల్లో నిత్యావసరాలు, దుస్తుల ధరలు పెరిగాయి. అలాగే కరెన్సీ విలువలు సైతం పెరగడంతో ఈ ప్రాంతం నుంచి నాలుగు నగరాలు జాబితాలో చేరాయి.

◆ రష్యాలోని మాస్కో, సెయింట్ పీటర్ బర్గ్ స్థానాలు జాబితాలో భారీగా కిందకు దిగజారాయి.

◆ ప్రపంచవ్యాప్తంగా మొత్తం 173 నగరాల్లో ఈ సర్వే నిర్వహించినట్లు ఈఐయూ తెలిపింది.